తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

teenmaardesk@gmail.com

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిన అరుదైన గౌరవం

వివరాలు 2 లో

దేశంలోని 100 మంది శక్తివంతమైన భారతీయుల జాబితాలో రేవంత్ రెడ్డి పేరు



ములుగు | సంపుటి : 02 | సంచిక : 315 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 1 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


# రాజకీయ టూర్‌లు

## బీఆర్ఎస్ టూర్ - కాంగ్రెస్ కౌంటర్ టూర్

చలో మేడిగడ్డకు బీఆర్ఎస్

పాలమూరు-రంగారెడ్డి పర్యటనకు హస్తం పార్టీ పిలుపు

వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయాలు గందరగోళంలో రాష్ట్ర ప్రజానీకం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాలు ప్రాజెక్టుల చుట్టూ తిరుగుతున్నాయి. బీఆర్ఎస్ చలో మేడిగడ్డకు కాంగ్రెస్ కౌంటర్ టూర్ ప్లాన్ చేసింది. కాగా శుక్రవారం పాలమూరు-రంగారెడ్డి పర్యటనకు హస్తం పార్టీ పిలుపు నిచ్చింది. బీఆర్ఎస్ పాలనలో పాలమూరు - రంగారెడ్డిని విస్మరించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్

మిగతా 2 లో



లోక్ సభ అభ్యర్థుల తొలి జాబితాపై

# కాంగ్రెస్ కసరత్తు

## గెలుపు గుర్రాల వేటలో పడ్డ కాంగ్రెస్

గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న పార్టీ హైకమాండ్

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల గడువు సమీపించింది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ వెలువడటం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి ముమ్మర కసరత్తు సాగిస్తోన్నాయి.

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): గెలుపు గుర్రాల వేటలో పడ్డాయి. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సంఖ్యను భారీగా పెంచుకునే ప్రయత్నాల్లో ఉంది కాంగ్రెస్ పార్టీ. మొన్నటి

మిగతా 2 లో



## కొత్త డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల

### తాజా నోటిఫికేషన్‌లో 11వేల పోస్టులు భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇప్పటికే పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన ప్రభుత్వం, గురువారం డీఎస్సీ కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తాజా నోటిఫికేషన్‌లో 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో కలిసి డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ నోటిఫికేషన్ సందర్భంగా గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ అప్లై చేసుకోవాల్సిన అవసరంలేదని విద్యాశాఖ స్పష్టం చేసింది. పోస్టుల వివరాలు పరిశీలిస్తే స్కూల్ అసిస్టెంట్ 2629, లాంగ్వేజ్ పండిట్ 727, ఎస్జీటీ 6508, పీఈటీ 182 లుగా ఖాళీలు ఉన్నాయి.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి



జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వస్తాయని ప్రకటన చేసిన నూతన చైర్మన్

జర్నలిస్టుల సంక్షేమం పట్ల కృషి చేస్తాం

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ప్రభుత్వం తరపున ఇండ్ల స్థలాలు వస్తాయని, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వానికి పూర్తి అవగాహనతో పాటు చిత్తశుద్ధి ఉన్నదని మీడియా

మిగతా 2 లో

ధరణి సమస్యల పరిష్కారానికి

## మార్గదర్శకాలు విడుదల

మార్చి ఒకటి నుంచి 9 వరకు ధరణి సమస్యల సదస్సులకు నిర్ణయం

సమస్యలపై రివ్యూ నిర్వహించి రిపోర్ట్ సబ్మిట్ కు ప్రభుత్వం ఆదేశాలు




2 లో..

## బంగాళాఖాతం ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 4.2 తీవ్రతతో భూకంపం

సంఘటనను ధృవీకరించిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): ఇటీవలి భూకంప సంఘటనలో, బంగాళాఖాతం ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (NCS) ఈ సంఘటనను

మిగతా 2 లో


# కొత్త రేషన్‌కార్డులకు మార్గదర్శకాలు



కొత్త రేషన్ కార్డులపై ప్రకటన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కొత్త రేషన్ కార్డుల మార్గదర్శకాలకు అధికారులను ఆదేశించిన సీఎం

త్వరలోనే అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళ్తోంది. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచింది. తాజాగా రూ.500 గ్యాస్ సిలిండర్ తో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

మిగతా 2 లో



## కాంగ్రెస్ పార్టీవి సిల్లీ రాజకీయాలంటూ కేటీఆర్ ఆరోపణలు

మీడియా చిట్‌చాట్‌లో వివాదాస్పద వాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ మేడిగడ్డ వెళ్తుంటే వాళ్ళు పాలమూరు పోతాము అంటున్నారని, సిల్లీ రాజకీయాలు చేస్తున్నారంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో చిట్ చాట్

మిగతా 2 లో

## లోక్ సభ అభ్యర్థుల తొలి జాబితాపై కాంగ్రెస్ కసరత్తు

**మొదటి పేజీ తరువాయి**

అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని లోక్‌సభ పోలింగ్‌లోనూ కొనసాగించాలని భావిస్తోంది. అటు ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి ఇదే పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయాన్ని అధిగమించేలా లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడానికి కసరత్తు సాగిస్తోంది. ఈ పరిస్థితుల్లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి అడుగులు వేస్తోంది. గెలిచే వారికి మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని నిర్ణయించిన నేపథ్యంలో- అభ్యర్థుల తొలి జాబితాపై కాంగ్రెస్ పార్టీ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. ఆశావహులను వడపోసింది. ఈ జాబితాలో పలువురు సీనియర్ నేతల పేర్లు ఉన్నాయి. సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరును పరిశీలిస్తోంది. ఇటీవలే ఆయన భారత్ రాష్ట్ర సమితికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ప్రతిష్ఠాత్మకమైన మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానానికి కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి పేరును ఖాయం చేస్తారని తెలుస్తోంది. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌కు మామ అయిన చంద్రశేఖర్ రెడ్డి కూడా ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఇదివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్‌సభలో ఇదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యాన్ని వహించిన నేపథ్యంలో- ఇక్కడ గెలవడం కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. మల్కాజ్‌గిరి లోక్‌సభ టికెట్ రేసులో ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. మెదక్ లోక్‌సభ స్థానం కోసం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, త్రిష దామోదర్ పోటీ పడుతున్నారు. చేవెళ్ల లోక్‌సభ బరిలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి భార్య, వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డిని నిలుపుతారని చెబుతున్నారు. వరంగల్- దొమ్మాటి సాంబయ్య, హరికోట్ల రవి, అద్దంకి దయాకర్, ఇందిరా సింగాపురం, డాక్టర్ ఆర్ పరమేశ్వర్ పోటీ పడుతున్నారు. నాగర్ కర్నూలు- మల్లు రవి, సంపత్ కుమార్, చారకొండ వెంకటేష్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. పెద్దపల్లి- బొర్లకొంట వెంకటేష్ నేత, పెర్క శ్యామ్ పేర్లను తెలంగాణ కాంగ్రెస్ వడబోసినట్లు సమాచారం. మహబూబ్ నగర్ స్థానానికి ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డికి అవకాశం ఇస్తారని అంటున్నారు. నల్లగొండ కోసం జానారెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి పేర్లు పరిశీలిస్తోన్నట్లు తెలుస్తోంది.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం లాంఛనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే చాలా మంది జర్నలిస్టులు జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ (జేఎన్‌జే) తరఫున ప్రభుత్వానికి డబ్బులు కట్టారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వారికి స్థలాలు అందలేదన్నారు. దాదాపు 60 మంది జర్నలిస్టులు ఇంటి స్థలాలు అందకుండానే గత 17 సంవత్సరాలలో చనిపోయారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు నుంచి స్పష్టమైన ఉత్తర్వులు వెలువడినా వాటిని అమలు చేయడంలో అప్పటి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందన్నారు. తొలుత వారి సమస్యను పరిష్కరించిన తర్వాత మిగిలిన పాత్రికేయుల ఇండ్ల స్థలాలపై దృష్టి పెట్టనున్నట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఒకే చోట కాకుండా నగరానికి నాలుగు వైపులా గుర్తించి ఎవరికి ఎక్కడ ఇష్టముంటే అక్కడనే ఇస్తే బాగుంటుందని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతీ జర్నలిస్టుకు అక్రెడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులు కూడా కొంత సొమ్మును హెల్త్ కార్డు కోసం కట్టడానికి ముందుకొస్తే మంచి చికిత్సను అన్ని ఆసుపత్రులలో పొందే విధంగా ప్రయత్నించవచ్చన్నారు. ఇప్పటివరకు మూడుసార్లు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలలోనే అని గుర్తుచేశారు. ఇప్పుడు నాల్గోసారి పొందబోతున్నట్లు తెలిపారు. మీడియా అకాడమీకి చైర్మన్‌గా తనను నియమించిన తర్వాత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశానని, జర్నలిస్టుల సమస్యల గురించి క్షుణ్ణంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వానికి చెందిన అనువైన స్థలాలను గుర్తించవలసిందిగా రాష్ట్ర సర్కార్ నుంచి ఆదేశాలు వెళ్ళినట్లు తెలిపారు. ఇండ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులుంటే అడ్వొకేట్ జనరల్ సలహాతో పరిష్కరించుకోవాలంటూ ముఖ్యమంత్రి సలహా ఇచ్చారని గుర్తుచేశారు. మీడియా అకాడమీకి కావాల్సిన బడ్జెట్, కార్యాలయానికి కావాల్సిన భవనం, అవసరమైన సిబ్బంది, అన్ని సౌకర్యాలు అందించే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి తన ముఖ్య కార్యదర్శిని ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. పత్రికా యాజమాన్యాలను పక్కనపెట్టి వృత్తిపరమైన విలేకరులుగా జర్నలిజం ప్రమాణాలను పెంచడానికి కృషి చేయాల్సిన అవసరాన్ని శ్రీనివాసరెడ్డి నొక్కిచెప్పారు. ప్రజల నుండి వచ్చే భిన్నాభిప్రాయాలు, వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా రిపోర్టింగ్ చేసి ప్రజా పక్షపాతిగా పనిచేయాలన్నారు. సీఎం చీఫ్ పీఆర్వో (ముఖ్య పౌర సంబంధాల అధికారి) అయోధ్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో కొంత కాలయాపన జరిగింది వాస్తవమేనని, వారికి గౌరవప్రదంగా రావలసిన ఇళ్ల స్థలాలను ఇవ్వడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని వివరించారు. త్వరలోనే దీనిని పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీనివాస్, సియాసత్ ఉర్దూ దిన పత్రిక సంపాదకులు ఆమెర్ అలీ ఖాన్, అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## బంగాళాఖాతం ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 4.2 తీవ్రతతో భూకంపం

**మొదటి పేజీ తరువాయి**

ధృవీకరించింది, భూకంప కార్యకలాపాలు ఫిబ్రవరి 29న, భారత ప్రామాణిక కాలమానం ప్రకారం (IST) సరిగ్గా 11:23:26కి జరిగిందని నివేదించింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ యొక్క అధికారిక ఖాతా %శ%పై పోస్ట్ చేయబడింది. భూకంపం తీవ్రత 4.2, 29-02-2024న సంభవించింది, 11:23:26 IST, చివరి: 8.04, పొడవు: 89.65, లోతు: 90 కి.మీ, ప్రాంతం బే బెంగాల్. %చీజూ% ప్రకారం, భూకంపం యొక్క కేంద్రం అక్షాంశాల అక్షాంశాలు- 8.04 మరియు రేఖాంశాలు- 89.65 వద్ద ఉంది, నమోదు చేయబడిన లోతు 90 కిలోమీటర్లు.

## కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు

**మొదటి పేజీ తరువాయి**

అందిస్తోంది. త్వరలోనే మహిళలకు నెలకు రూ.2500 చెల్లించే పథకాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి చేశారు. ముఖ్యంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్ రావాలంటే రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. అయితే గత ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో చాలా మంది కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. లక్షల్లో కొత్త రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు సమర్పించడంతో పాటు మీ సేవలో కూడా చాలా మంది కొత్త రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డులకు సంబంధించి మార్గదర్శకాలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. తాజాగా కొత్త రేషన్ కార్డులపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అప్డేట్ ఇచ్చారు. త్వరలోనే అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. పదవులు, అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతాయని చెప్పారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను కూడా తూచతప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. కాగా రాష్ట్రంలో రేషన్ కార్డు ఈకేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణలో గత 5 నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. రేషన్ కార్డు ఈకేవైసీ చేసుకోవడానికి ఫిబ్రవరి 29 చివరి తేదీగా ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో 75 శాతం రేషన్ కార్డుల ఈకేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. 25 శాతం గురువారమే పూర్తి చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు ఈకేవైసీ చేసుకోకుంటే రేషన్ కార్డులో నుంచి పేరు తీసివేస్తామని హెచ్చరించారు.

## విడుదలైన జూనియర్ లెక్చరర్ రాత పరీక్ష ఫలితాలు




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో 1924 జూనియర్ లెక్చరర్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలను గురుకుల నియామక బోర్డు విడుదల చేసింది. డిగ్రీ కళాశాలల్లో 793 లెక్చరర్ ఉద్యోగ రాత పరీక్ష ఫలితాలను బుధవారం విడులైన విషయం తెలిసిందే. తాజాగా, జేఎల్ పోస్టులకు ఎంపికైన వారి ప్రాథమిక జాబితాలను సబ్జెక్టుల వారీగా అధికారిక వెబ్‌సైట్ https://treirb.cgg.gov.in/home లో అందుబాటులో ఉంచారు. జేఎల్ రాత పరీక్షలు గత ఆగస్టు 3 నుంచి 23వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే. దివ్యాంగుల కేటగిరీ ఫలితాలు త్వరలోనే ప్రకటించనున్నారు. సబ్జెక్టులవారీగా పోస్టులకు ఎంపికైన వారి జాబితాను చూడవచ్చు.

# రాజకీయ టూర్‌లు

**మొదటి పేజీ తరువాయి**


జిల్లా కాంగ్రెస్ నేతలు శుక్రవారం పాలమూరు-రంగారెడ్డి పర్యటనకు వెళ్లనున్నారు. ఇదిలా ఉంటే శుక్రవారం చలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. 150 మంది ప్రతినిధులతో బీఆర్ఎస్ కాళేశ్వరం టూర్‌ను ప్లాన్ చేసింది. మేడిగడ్డపై ప్రజలకు వాస్తవాలు చెబుతామని బీఆర్ఎస్ ఇప్పటికే స్పష్టం చేసింది. బీఆర్ఎస్ టూర్ - కాంగ్రెస్ కౌంటర్ టూర్‌తో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

**గందరగోళంలో రాష్ట్ర ప్రజానీకం**

గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడ్డ కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ గురించి అందరికి తెలిసిన విషయమే.. అలాగే గత కొద్ది రోజుల క్రితం సాధారణ ఎన్నికల సందర్భంగా నూతన ప్రభుత్వంగా కాంగ్రెస్ ఏర్పాటైన విషయం కూడా విధితమే.. కాగా గత ప్రభుత్వం నిర్మించిన ఈ ప్రాజెక్ట్ విషయంలో పలు లోపాలు.. అవినీతి.. రాష్ట్ర అప్పులు - ఆదాయలు తదితర అంశాలను తేట తెల్లం చేస్తూ.. ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తూ నివేదికలను సంబంధిత శాఖలకు సమర్పించడం జరిగింది. అలాగే ప్రజల ముందు పెట్టింది.. కాగా విచారణ కమిటీ కూడా ఏర్పాటు కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో అధికార పక్షం మరియు ప్రతిపక్షం లు విచారణ కమిటీకి సమస్యను వదిలేయకుండా ఒకే అంశాన్ని తెరపైకి తీసుకురావడాన్ని రాష్ట్రంలోని ప్రజలు రాజకీయ గందరగోళంగా అభిప్రాయపడుతున్నారు. కమిటీ నివేదిక ఇస్తే.. తప్పొప్పులు తేలిపోతాయని అభిప్రాయపడుతున్నారు.







## మేడారం హుండీల లెక్కింపుల్లో నకిలీ నోట్ల కలకలం

### అంబేద్కర్ ఫోటోతో ఉన్న నకిలీ కరెన్సీ చూసి అవాక్కైన కౌంటింగ్ సిబ్బంది

హన్మకొండ, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): హన్మకొండలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య మేడారం హుండీల కౌంటింగ్ ప్రారంభమైంది. కాగా మొదటిరోజు కౌంటింగ్ లోనే నకిలీ కరెన్సీ లభ్యమవడం కలకలం రేపింది. హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో మేడారం హుండీ ఆదాయం కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. దేవదాయ సిబ్బంది, రెవెన్యూ, పోలీసులు, మేడారం పూజారుల సమక్షంలో ఈ కౌంటింగ్ కొనసాగుతోంది. అయితే కౌంటింగ్ ప్రారంభమైన మొదటిరోజే ఊహించని పరిణామాలు ఎదురవుతున్నాయి. మొదట ఓపెన్ చేసిన హుండీలలో నకిలీ కరెన్సీ లభ్యమయ్యాయి. అంబేద్కర్ ఫోటోతో ముద్రించిన నకిలీ కరెన్సీని చూసిన కౌంటింగ్ సిబ్బంది అవాక్కయ్యారు. ఇలా ఒకటికాదు రెండుకాదు పదుల సంఖ్యలో అంబేద్కర్ ఫోటోతో ముద్రించిన వంద రూపాయల నోట్లు భారీ ఎత్తున బయటపడ్డాయి. ప్రతి హుండీలో ఈ రకమైన నకిలీ కరెన్సీ బయటపడుతుంది. ఇప్పటికే 20కి పైగా నకిలీ కరెన్సీని గుర్తించి ఇవి చెల్లని నోటుగా పక్కన పెట్టారు. అయితే మేడారం జాతరలో మొత్తం 518 హుండీలు ఏర్పాటు చేయగా ఆ హుండిలన్ని నిండిపోయాయి. నిండిన హుండీలను ప్రత్యేక పోలీసు భద్రత మధ్య హనుమకొండలోని టీటీడీ కళ్యాణ



మండపంలో భద్రపరిచారు. హుండీల కౌంటింగ్ గురువారం ఉదయం ప్రారంభమైంది. సీసీ కెమెరాల పర్యవేక్షణలో దేవాదాయశాఖ అధికారులు, మేడారం పూజారుల సమక్షంలో కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. అయితే మొదటిరోజే ఇలాంటి ఫేక్ కరెన్సీ బయటపడటంతో కౌంటింగ్ సిబ్బంది షాక్ అయ్యారు. ఇంకా ఇలాంటి వింతలు ఎన్ని చూడాల్సి వస్తుందో అని భావిస్తున్నారు. గత జాతరలో కూడా కొంతమంది భక్తులు విచిత్రంగా కాగితాలలో వారి కోరికలు రాసి అమ్మవారి హుండీల్లో వేశారు. ఈసారి ఫేక్ కరెన్సీ కలకలం రేపింది.

## ధరణి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ధరణి సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం గైడ్ లైన్స్ విడుదల చేసింది. ఈ మేరకు కలెక్టర్లకు సీసీఎల్ఏ మార్గదర్శకాలు సూచించింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా ధరణి కమిటీ కొన్ని సూచనలు చేసింది. తహశీల్దార్, ఆర్టీవో, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో కమిటీలు పని చేస్తాయి. టైం లైన్ విధించి ఆ లోపు పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేయాలని ఆదేశించింది. కరెక్షన్ చేసిన అప్లికేషన్ల వివరాలను ఎలక్ట్రానిక్స్ రికార్డ్స్ లో భద్రపరచాలని సూచించింది. ధరణి అడ్డం పెట్టుకొని ఆక్రమించిన ప్రభుత్వ భూముల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ఉండి ఆగిపోయిన అప్లికేషన్లు, ఫొటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించాలి. అసైన్డ్ ల్యాండ్ ల సమస్యలు పరిష్కరించాలి. పాస్ బుక్ కరెక్షన్స్, పాస్ బుక్ లో మిస్ అయిన పేర్లు సర్వే నెంబర్లు, కాటా మర్జింగ్, ఒక మండల ఆఫీసులో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కలిపి టీంలు ఏర్పాటు చేయాలి. పెండింగ్ అప్లికేషన్లను మోజుల వైస్ విభజించాలి. అభ్యర్థుల ఫోన్ నెంబర్ల ద్వారా వాట్సాప్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెంటనే చేరవేయాలి అని ఆదేశాల్లో పేర్కొంది. అప్లికేషన్లను క్లియర్ చేసే ముందు ప్రభుత్వ రికార్డులో వాటి వివరాలను తప్పనిసరిగా చెక్ చేయాలని ప్రభుత్వం సూచించింది. అన్ని అప్లికేషన్స్ మార్చి ఒకటి నుంచి తొమ్మిది లోగానే క్లియర్ చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్లు పరిష్కరించడం ధరణి సమస్యలపై రివ్యూ నిర్వహించి సీసీఎల్ఏకు రిపోర్ట్ సబ్మిట్ చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిన అరుదైన గౌరవం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఇండియన్ ఎక్స్ ప్రెస్, దేశంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన భారతీయుల జాబితాను విడుదల చేయగా, అందులో సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా ఉంది. ఇందులో మొదటి మూడు స్థానాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఉన్నారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 39 వ స్థానంలో ఉండగా, ఏపీ సీఎం జగన్ 56 వ స్థానాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ 16 , సోనియా గాంధీ 29 , మల్లిఖార్జున ఖర్గే 36 , ప్రియాంక గాంధీ 62 స్థానాల్లో ఉన్నారు. అంతేగాక ఈ జాబితాలో పలువురు కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, న్యాయమూర్తులు, సినీ కళాకారులు, క్రీడాకారులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు చోటు సంపాదించుకున్నారు.

## 3వ త్రైమాసికంలో 8.4% పెరిగిన దేశ GDP

### భారత ఆర్థిక వ్యవస్థ బలాన్ని ప్రశంసించిన ప్రధాని

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): జాతీయ గణాంక కార్యాలయం గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 8.4 శాతం వృద్ధిని నమోదు చేసింది. NSO, జాతీయ ఖాతాల రెండవ ముందస్తు అంచనాలో, 2023-24కి దేశ వృద్ధిని 7.6 శాతంగా పేర్కొంది. ఇది జనవరి 2024లో ముందుగా విడుదల చేసిన మొదటి ముందస్తు అంచనాలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.3 శాతం వృద్ధిని అంచనా వేసింది. NSO కూడా 2022-23 GDP వృద్ధిని మునుపటి అంచనా 7.2 శాతానికి వ్యతిరేకంగా 7 శాతానికి సవరించింది. 2023-24 3వ త్రైమాసికంలో 8.4 శాతం జిడిపి వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థ యొక్క బలాన్ని మరియు దాని సామర్థ్యాన్ని చూపుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయులు మెరుగైన జీవితాన్ని గడపడానికి మరియు విక్షిత్ భారత్‌ను రూపొందించడంలో సహాయపడే వేగవంతమైన ఆర్థిక వృద్ధిని తీసుకురావడానికి ప్రభుత్వ ప్రయత్నాలు కొనసాగుతాయని గురువారం సోషల్ మీడియా పోస్ట్‌లో మోదీ అన్నారు.

## టిఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

### వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఎండీ సజ్జనార్

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తార్నాకలో నర్సింగ్ కళాశాల నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇక్కడ పలు ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేసింది ఆర్టీసీ. ఇందులో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్ పోస్టులు ఉన్నాయి. వీటిని కాంట్రాక్ట్ విధానంలో వీటిని భర్తీ చేయనున్నట్లు ఎండీ సజ్జనార్ ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 4వ తేదీన తార్నాకలోని కాలేజీలో వాక్ ఇన్ ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు http://tsrtc.telangana.gov.in వెబ్ సైట్ ని సంప్రదించాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు 7075009463, 8885027780 ఫోన్ నంబర్లను కూడా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఇంటర్ విద్యార్థి ప్రాణం తీసిన "ఒక్క నిమిషం" ఆలస్యం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు జరిగే ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 9,80,978 మంది హాజరు కానున్నారు. అయితే ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనుండగా, నిమిషం నిబంధనను అధికారులు కఠినంగా అమలు చేస్తున్నారు. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని అధికారులు ముందే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఒక్క నిమిషం ఆలస్యం అనే నిబంధన ఇంటర్ విద్యార్థి ప్రాణాలు తీసింది. ఆదిలాబాద్ - జైనథ్ మండలం మాంగూర్ల గ్రామానికి చెందిన టేకం శివ కుమార్ అనే విద్యార్థి పరీక్ష రాయడానికి రాగా ఒక్క నిమిషం ఆలస్యం అనే నిబంధనతో పరీక్ష కేంద్రంలో అనుమతించలేదు. దీంతో పరీక్ష రాయలేకపోయాననే మనోవేదనతో సాత్నాల ప్రాజెక్టు డ్యాంలో దూకి సూసైడ్ చేసుకున్నాడు ఆ విద్యార్థి. చనిపోయే ముందు లేఖ రాశాడు. పోలీసులు లేఖను స్వాధీనం చేసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే నేడు పలు పరీక్షా కేంద్రాల వద్ద ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అధికారులు ఎగ్జామ్ హాల్‌లోకి అనుమతించలేదు. విద్యార్థులు ఎంత బతిమాలినా అధికారులు లోపలికి అనుమతించకపోవటంతో విద్యార్థులు బోరున విలపించారు.

## కాంగ్రెస్ పార్టీవి సిల్లీ రాజకీయాలంటూ కేటీఆర్ ఆరోపణలు

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ రిపైర్లు చేయమంటే చేయట్లేదని, మార్చి 31 లోపు రిపేర్ చేసి నీళ్లు ఇవ్వకుంటే చాలా ఇబ్బందులు వస్తాయని ఆయన పేర్కొన్నారు. మీరు చేయలేక పోతే మాకు ఇవ్వండి మేము చేసి చూపిస్తామని కేటీఆర్ అన్నారు. మీకు చేత కాకపోతే దిగిపోండి, హరీష్ రావు చెప్పినట్లు నీళ్లు ఎత్తిపోసి చూపిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. మొన్న హరీష్ రావు చెప్పారు. దానికి మేము సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ నిర్మాణంలో ఎంత సిమెంట్, కాంక్రీట్ వాడాలో కేసీఆర్ చెప్పారు అని ఉత్తమ్ కుమార్ అంటున్నారని, కేసీఆర్ ను రాజకీయంగా బదనాం చేయాలని చూస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాజకీయంగా వేధింపులు చేయాలంటే చేయండి.. మేము దేనికి భయపడమన్నారు. ఫస్ట్ రిపేర్ లు చేసి చూపించండని, కాళేశ్వరం కు 400 అనుమతులు వచ్చాయన్నారు. రేవంత్ రెడ్డి అధికారం లో ఉన్నాము అనుకోవడం లేదని, ఇంకా ప్రతిపక్షం లో ఉన్నాము అనుకుంటున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. ఒక్క ఎన్నికల్లో గెలిస్తే మగాడా, లేకుంటే కాదా రేవంత్ ఎదో భయం వెంటాడుతోంది అనిపిస్తుందనారు. మగాడివైతే 2 లక్షల రుణమాఫీ చేసి చూపించు అని ఆయన అన్నారు. ఆయన ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి లో ఎన్ని అసెంబ్లీ సీట్లు గెలిచారని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నువ్వు సీఎం పదవికి రాజీనామా చేసి మల్కాజిగిరికి వచ్చి పోటీ చేయి చూసుకుందామని, నేను పోటీ చేస్తా, నువ్వు కొడంగల్ రాజీనామా చేసి రా, నేను సిరిసిల్ల రాజీనామా చేసి వస్తాను, మల్కాజిగిరి లో తేల్చుకుందాం, మాకు ఒక్క సీటు రాదు అని రేవంత్ సవాలు విసిరాడు. నేను కూడా సవాలు విసురుతున్నానని కేటీఆర్ అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సైన్యం పెత్తనానికి చుక్కెదురు?

బ్రిటిష్ పాలకులు కుతంత్రంగా జరిపిన దేశ విభజన అనంతరం భారత దేశంతో పోల్చుకుంటే పాకిస్తాన్ పుష్కలమైన ఆర్థిక వనరులతో సంపన్న దేశంగా ఉండెడిది. అయితే, పలు కారణాల చేత సుపరిపాలన లోపించడంతో, పాలనా యంత్రాంగంపై సైనిక నాయకత్వం ఆధిపత్యం కొనసాగుతూ ఉండడంతో స్వతంత్రించి దేశాభివృద్ధి లక్ష్యంగా పని చేసే ప్రభుత్వాలు మనుగడ సాగించలేకపోయాయి. తరచుగా సైనిక తిరుగుబాటు, ఎన్నికలు జరిగినా సైన్యం చెప్పుచేతలలో ఉండేవారే ఎన్నికవుతూ ఉండటం, సైనిక నాయకత్వం తీవ్రమైన అవినీతితో ఉండడంతో దేశం ఆర్థికంగా ఛిన్నాభిన్నం కావడం జరుగుతూ వచ్చింది. మొదటి నుంచి ప్రభుత్వంపై తమ ఆధిపత్యం కొనసాగించడం కోసం భారత్‌ను ఒక బూచిగా చూపుతూ, తాము లేకపోతే భారత్ దురాక్రమణ చేస్తుందనే భయం సృష్టించే ప్రయత్నం సైనిక నాయకత్వం చేస్తూ వచ్చింది. సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు దిగడం ద్వారా భారత్‌తో సాధారణ సంబంధాలకు అవకాశం లేకుండా సైనిక ఉద్రిక్తలకు దోహదపడుతూ వచ్చారు. బెనజీర్ భుట్టో, నవాజ్ షరీఫ్ వంటి కొందరు ప్రధానులు భారత్‌తో మంచి సంబంధాలకు చొరవ తీసుకున్నప్పటికీ వారిని అర్థాంతరంగా గద్దె దింపారు. చివరకు ప్రధాన మంత్రి ప్రమేయం లేకుండా సైన్యాధిపతిగా ముషారఫ్ కార్గిల్ దురాక్రమణకు సాహసించడం తెలిసిందే. సైన్యపు నిర్వాకం ఫలితంగా నేడు పాకిస్తాన్ ఒక 'రోగ్' దేశంగా, తీవ్రవాదులకు ఆశ్రయం కల్పించే ప్రమాదకర దేశంగా, సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న దేశంగా అంతర్జాతీయంగా అపఖ్యాతి పాలయింది. నిత్యావసర వస్తువులు గగనమై, అప్పిచ్చేవారే లేక దేశం అలమటిస్తున్న సమయంలో ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో సైన్యం బలపరిచిన పార్టీలు, నేతలకు ఆ దేశ ప్రజలు ఓ విధమైన గుణపాఠం నేర్పారు. గత ఎన్నికల్లో సైనిక మద్దతుతోనే ప్రధాన మంత్రి పదవి చేపట్టి, ఆ తర్వాత సైన్యంతో పొసగక పదవి కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్‌ను జైలులో ఉంచినా, ఆయన పార్టీకి గుర్తింపు లేకుండా చేసినా, పెద్ద ఎత్తున రిగ్గింగుకు పాల్పడినా 101 మందిని స్వతంత్ర అభ్యర్థులుగానే గెలిపించి ప్రజాస్వామ్యం పట్ల ఆ దేశ ప్రజలు తమ స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అయితే, ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేకపోవడంతో సుమారు రెండు వారాల పాటు తర్జనభర్జనలు పడిన తర్వాత చివరకు సంకీర్ణ ప్రభుత్వానికి మార్గం ఏర్పడింది. రాజకీయ విద్వేషాలను పక్కన పెట్టి అధికారం కోసం నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్తాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పిఎంఎల్-ఎన్), బిలావల్ భుట్టో నేతృత్వంలోని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కేవలం తమకు ఎదురు తిరిగిన ఇమ్రాన్ ఖాన్‌ను రాజకీయంగా అంతం చేయడం కోసమే విదేశాలలో ఆశ్రయం పొందుతున్న నవాజ్ షరీఫ్‌ను దేశంలోకి రప్పించి, ఆయనపై ఉన్న కేసులను కొట్టి వేయించి, ఎన్నికల్లో పోటీపై ఉన్న ఆంక్షలను రద్దు చేయించి సైన్యం ఎంతగా మద్దతు ఇచ్చినప్పటికీ ప్రజా మద్దతు లభించలేదు. అనూహ్యమైన నగదు కొరతను ఎదుర్కొంటున్న పాకిస్తాన్ లో ఇప్పుడు ఎవరు ప్రధాని పదవి చేపట్టినా రాజకీయాలలో సైనిక జోక్యాన్ని ప్రజలు స్పష్టంగా తిరస్కరించారని ఫలితాలు వెల్లడి చేశాయి. గతంలో పలు పర్యాయాలు సైనిక తిరుగుబాటుతో సైన్యాధిపతులే దేశనాయకత్వం బాధ్యతలు చేపట్టారు. లేదా తమకు అనుకూలమైన కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరిచారు. అయితే రాజకీయాలలో సైన్యపు ప్రత్యక్ష జోక్యం కారణంగా పాకిస్తాన్ అభివృద్ధిలో అధ్వానస్థితికి చేరుకొన్న వాస్తవాన్ని ఆ దేశ ప్రజలు ఇప్పుడు గ్రహించారు. దేశ రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఆంతరంగిక భద్రత అంశాలను ఎవ్వరు ప్రభుత్వంలో ఉన్నా సైనిక కనుసన్నలలో నిర్వహిస్తూ ఉండడం ఆ దేశాన్ని కోలుకోలేని విధంగా దెబ్బ తీస్తున్నట్లు స్పష్టమైనది. అంతర్జాతీయంగా ఆ దేశ ప్రతిష్ఠ ఎన్నడూ లేనంతగా దిగజారింది. చివరకు అరబ్ దేశాలలో సహితం పాకిస్తాన్ పలుకుబడి సన్నగిల్లుతున్నది. పాకిస్థాన్‌లో ఏ ప్రధాన మంత్రి కూడా ఐదేళ్ల పూర్తి కాలాన్ని పూర్తి చేయలేకపోవడానికి సైన్యం జోక్యమే కారణం అని చెప్పవచ్చు. 1958లో పాకిస్తాన్ తన మొదటి సైనిక తిరుగుబాటును చూసింది. జనరల్ అయూబ్ ఖాన్ ప్రెసిడెంట్ ఇస్కాందర్ మీర్జా నుండి అధికారాన్ని చేజిక్కించుకున్నాడు, తరువాతి అతనిని ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా నియమించాడు. అయూబ్ ఖాన్ మార్షల్‌లా విధించి 1969 వరకు దేశాన్ని పాలించాడు. 1971లో భారత్‌పై జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత, జుల్ఫికర్ అలీ భుట్టో 1970లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి అధ్యక్షుడయ్యాడు. మూడు సంవత్సరాల తర్వాత ప్రధాన మంత్రి అయ్యాడు. జుల్ఫికర్ 1977లో ఎన్నికలలో మళ్లీ గెలిచాడు. కానీ అదే సంవత్సరంలో జనరల్ జియా-ఉల్-హక్ చేత పదవీచ్యుతుడయ్యాడు. జియా మార్షల్‌లా విధించారు. జాతీయ, అన్ని ప్రొవిన్షియల్ అసెంబ్లీలను రద్దు చేశారు. రాజ్యాంగాన్ని సస్పెండ్ చేశారు. జుల్ఫికర్‌ను జైలులో ఉంచి, ఉరి తీశారు. 1988లో విమాన ప్రమాదంలో జియా మరణించిన తర్వాత, బెనజీర్ భుట్టో ఆధ్వర్యంలో పిపిపి తిరిగి అధికారంలోకి వచ్చింది. 1999 వరకు పిఎంఎల్-ఎన్ , పిపిపిల మధ్య అధికార పోరు కనిపించింది. వీరిలో ఎవరూ పదవీకాలం పూర్తి చేయలేదు. 1999లో రక్తరహిత తిరుగుబాటులో నవాజ్ షరీఫ్‌ను జనరల్ పర్వేజ్ ముషారఫ్ తొలగించి బహిష్కరించారు. తదుపరి తిరుగుబాట్లు లేనప్పటికీ పాకిస్తాన్ సైన్యం ప్రభుత్వాలను పరోక్షంగా పర్యవేక్షించడంపై దృష్టి సారించింది. సైనిక ప్రాయోజిత ప్రభుత్వాన్ని సృష్టించే ప్రయత్నంలో ముషారఫ్ పిఎంఎల్-ఎన్, పిపిపిలను నిషేధించారు. పాకిస్తాన్‌లోని రాజకీయ పార్టీలు సైన్యపు ఆధిపత్య ధోరణి పట్ల అసహనంతో ఉంటూ ఉన్నప్పటికీ బలహీనమైన ఆర్థిక పరిస్థితి, ఏకాభిప్రాయం లేకపోవడం కారణంగా సైనిక ప్రయత్నాలను నిరోధించలేకపోతూ వస్తున్నారు.

2018 లో క్రికెట్ ప్రపంచంలో దిగ్గజ వ్యక్తి ఇమ్రాన్ ఖాన్ పిఎంఎల్-ఎన్, పిపిపిలను రెండింటినీ సైన్యం మద్దతుతో ఓడించి చరిత్ర సృష్టించారు. చిన్న పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఖైబర్ పఖ్తుంక్వా, పంజాబ్‌లలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ఆ తర్వాత ఇమ్రాన్ పాలనతో సైన్యం విసుగు చెందటం,లెఫ్టినెంట్ జనరల్ నదీమ్ అర్జున్‌ను ఐఎస్ఐ చీఫ్ గా నియమించాలని ఇమ్రాన్ కోరినప్పుడు సైన్యంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. తదుపరి ఆర్మీ చీఫ్‌గా ఉండాలని భావించిన లెఫ్టినెంట్ జనరల్ ఫైజ్ హమీద్‌ను తదుపరి ఐఎస్ఐ డిజిగా చేయడాన్ని ఖాన్ ప్రతిఘటించారు. ఆర్మీ చీఫ్ మునీర్‌ను ఐఎస్ఐ డిజిగా కూడా ఇమ్రాన్ తొలగించారు. మాజీ ఆర్మీ చీఫ్ కమర్ జావేద్ బజ్వాతో ఇమ్రాన్ సమస్యాత్మక సంబంధం పూర్తి శత్రుత్వానికి దారితీసింది.

# గోదాములో నిల్వ ఉంచిన వడ్ల బస్తాలు చోరీ

- పట్టివేత 14 మంది దొంగల అరెస్ట్
- రిమాండ్ కి తరలింపు
- వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం రావు




వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): గోదాములో నిల్వ ఉంచిన వడ్ల బస్తాలను చోరికి గురయ్యాయి. ప్రభుత్వ గోదాముల్లో నిలువ ఉంచిన వడ్ల బస్తాలను రాత్రి రాత్రికి అక్రమంగా షట్టర్ తాళాలు పగలగొట్టి వడ్ల బస్తాలను రైస్ మిల్ యజమానులకు విక్రయిస్తున్న దొంగల ముఠాను పోలీసులు పట్టుకొని రిమాండ్ తరలించారు. వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం రావు కథనం ప్రకారం నాగర్ కర్నూలు జిల్లాలోని కోడేరు, పెద్ద దగడ, బల్మూర్, వెల్దండ మండల కేంద్రాల్లో గల ప్రభుత్వ గోదాములో నిల్వ ఉంచిన వడ్ల బస్తాలను అక్రమంగా తరలించి రైస్ మిల్ యజమానులకు విక్రయిస్తున్న విషయం గురించి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఫిర్యాదు మేరకు 14 మందిని అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల 28న వనపర్తి జిల్లాలోని చిన్నంబావి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కేతనమోని రాంబాబు, గడ్డి గోపుల పవన్ కళ్యాణ్, అదే మండలం పెద్ద కార్పముల గ్రామానికి చెందిన చింతపల్లి అభిషేక్ రెడ్డి, మరియు యాతం యాదగిరి తోపాటు నాగర్ కర్నూల్ మండలం నాగనూల్ గ్రామానికి చెందిన గొడుగు స్వామి, పెద్దకొత్తపల్లి మండలం గంటరావుపల్లి, గ్రామానికి చెందిన పూరు శివశంకర్ ఆమె వ్యక్తులను అరెస్టు చేసి రెండు లక్షల రూపాయల నగదు తో పాటు ఆరు సెల్ ఫోన్లు నాలుగు బొలెరో వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఇదే కేసులో మరో ఏడు మంది నిందితులను కూడా అరెస్టు చేయడం జరిగిందని సిఐ నాగభూషణం రావు తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలం, పెద్దకారపాముల గ్రామానికి చెందిన బిళ్ళ కంటి మనుష్ తోపాటు ఎండి మహమూద్, చిన్న కార్ పాముల గ్రామానికి చెందిన బుడుగు యాదగిరి, నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామానికి చెందిన చింతనూరు శ్రీనివాసులు, పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన గడ్డి గోపుల బాలరాజు పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన గువ్వల సాయికుమార్ ను అరెస్టు చేసి వారి దగ్గర నుంచి మూడు లక్షల 50 వేల రూపాయల నగదు తో పాటు ఏడు సెల్ ఫోన్ లను ఒక బులోరా వాహనంతో పాటు డిసిఎం వాహనని సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం రావు తెలిపారు. ప్రభుత్వ గోదాములో నిల్వ ఉన్న వడ్ల బస్తాలను దోపిడీ చేసి తరలించకపోయిన నిందితులను పట్టుకోడానికి వనపర్తి పోలీస్ సర్కిల్ పరిధిలోని పాన్ గల్ ఎస్సై వేణు, గోపాల్పేట ఎస్సై తో పాటు, చిన్నంబావి ఎస్సై మరియు వీపనగండ్ల ఎస్సై తో రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేపట్టి నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాక్యచక్యంగా పనిచేసిన పోలీస్ టీం లను జిల్లా ఎస్పీ తో పాటు వనపర్తి పోలీస్ సబ్ డివిజన్ డిఎస్పి అభినందించారు

# క్రమశిక్షణకు మారుపేరు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

- పార్టీనే ప్రాణంగా ప్రేమించే వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవం
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు
- స్వీకరించిన చిన్నారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): క్రమశిక్షణకు మారుపేరైనటువంటి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, గోపాల్పేట మండలం, తిరుమలపూర్ గ్రామంలో 1955లో జన్మించారు. ఉన్నత పాఠశాల విద్య వరకు వనపర్తిలో చదువుకున్నారు. 1970లో విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్నాడు. చిన్నారెడ్డి 1985లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేతగా ఉంటూ వనపర్తి టికెట్ సాధించి తెలుగుదేశం అభ్యర్థి బాలకృష్ణయ్య చేతిలో ఓడిపోయాడు. మరల చిన్నారెడ్డి 1989లో బాలకృష్ణయ్యపై విజయం సాధించి తొలిసారి శాసనసభలో ప్రవేశించాడు. 1994లో మూడవసారి పోటీచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రావుల చంద్రశేఖర్ రెడ్డి చేతిలో పరాజయం పొందినాడు. ఆయన 1999లో రావుల చంద్రశేఖర్ రెడ్డిపై 3500 మెజారిటీతో విజయం సాధించాడు. జి.చిన్నారెడ్డి 2004లో ఐదవసారి పోటీలో దిగి వరుస విజయం సాధించి మూడో సారి శాసన సభ్యులు అయ్యారు. వైఎస్సార్ మంత్రివర్గంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశాడు. ఆయన 2009లో మళ్ళీ అదే స్థానం నుంచి పోటీచేసి రావుల చంద్రశేఖర్ చేతిలో ఓడిపోయాడు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత తెలంగాణ అసెంబ్లీకి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుండి నాల్గొవసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. ఆయన 2018లో తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు. జి. చిన్నారెడ్డి 2021లో తెలంగాణ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా ఉన్న ఆయనను 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన రెండో జాబితాలో వనపర్తి అభ్యర్థిగా ప్రకటించి ఆ తరువాత అభ్యర్థిని మార్చినందువలన చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నారెడ్డిని 2024 ఫిబ్రవరి 24న తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో చిన్నారెడ్డి అభిమానులకు వనపర్తి నియోజకవర్గం ప్రజలకు పండుగ వాతావరణం నెలకొంది.

# మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ హర్షణీయం

- కాంగ్రెస్ పార్టీ మువజన నాయకులు
- సాల్వేరు ప్రవీణ్ కుమార్



యువజన నాయకులు
సాల్వేరు ప్రవీణ్ కుమార్

రామన్నపేట, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ను పార్టీ అధికారంలోకి వచ్చిన 83 రోజులలోనే నోటిఫికేషన్ ఇచ్చి 11062 పోస్టులను భర్తీ చేయడం హర్షనియమని యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్ అన్నారు. సీఎం రేవంత్ పాలన ప్రజా పాలనకు, ప్రజా ప్రభుత్వానికి ఇదే నిదర్శనం అని అన్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం ఎన్నికల ముందు నోటిఫికేషన్ లకే పరిమితం అయిందనీ, పూర్తి చేయకుండానే ఎన్నో రకాల పరీక్ష పేపర్లు లీకేజీ చేయడం, వారిని ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఎన్నో ఉద్యోగ నోటిఫికేషన్ లు వేసి ఉద్యోగాలు భర్తీ చేస్తుందని, వచ్చిన ప్రతి నోటిఫికేషన్ ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

- అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జేండగే



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): మార్చి 03 న పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు. గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షిస్తూ వచ్చే మార్చి 3వ తేదీ ఆదివారం నాడు జాతీయ పోలియో దినోత్సవం (నేషనల్ ఇమునైజేషన్ డే) పురస్కరించుకొని జిల్లాలో పల్స్ పోలీయో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 63,405 మంది 0- 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 420 పోలియో కేంద్రాల ద్వారా 1680 మంది సిబ్బందిని, 68 మంది రూట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 56 మొబైల్ టీములు పనిచేస్తాయని తెలియజేస్తూ, వీటితోపాటు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, జన సమూహాలు అధికంగా ఉండే 17 ట్రాన్సిస్ట్ ప్రాంతాలను, 319 హై రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని, 0 -5 వయసు గల చిన్నారులు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యూన్కెజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి 4, 5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయడం జరుగుతుందని, 0-5 సంవత్సరాల వయసు గల తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని, పోలియో నివారణకు కృషి చేయాలని కోరారు.

సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పరిపూర్ణ చారి, జిల్లా పరిషత్ సిఈఓ. శోభారాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



రాజపేట, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): మండలంలోని సెయింట్ జకార్యస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం జాల లో పాఠశాల కరస్పాండెంట్ కౌంట్ ఫౌండేషన్ బిషప్ జాన్ గొల్లపల్లి, డైరక్టర్ తిమోతి జాన్, గొల్లపల్లి ఆధ్వర్యంలో స్వయం పరిపాలన వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు ప్రిన్సిపాల్ గా శివ, ఎమ్మెల్యే గా కావ్య, కలెక్టర్ గా సుచరిత, డిఈఓ గా అరుణ్ కుమార్, ఎంఈఓ గా ఉదయ్ కిరణ్, స్పెషల్ ఆఫీసర్ గా అనిత, డాక్టర్ గా సౌమ్య లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, బాలచందర్, శ్రీనివాసులు, అశోక్, కృష్ణబాయి, ఉపేంద్ర, రాధిక, సహని, కళ్యాణి, భాగ్య, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కాపర్ వైరుల చోరీ...




- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

రాజాపేట, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): మండలంలోని జాల గ్రామంలో గురువారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కాపరు వైరు చోరీకి గురైనట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన గుంటి మధుసూదన్ రెడ్డి, మొగిలి వెంకటయ్య వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల ను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి అందులోని కాపరి వైరు దొంగిలించారని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయుగా కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# గ్యాస్ ఉచిత కరెంటు హామీల అమలుపై హర్షం

- మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్



యాదగిరిగుట్ట రూరల్, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజుల పూర్తి కాకముందే నాలుగు హామీలు నెరవేర్చడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ పేట మాజీ ఉప సర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా ఉచిత హామీలను అమలు చేస్తూ వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 500 కు గ్యాస్ 200 యూనిట్లు ఉచిత కరెంటు హామీల ఫైలు పై సంతకం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నందుకు సోనియా గాంధీ రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డీఎస్సీ నోటిఫికేషన్.. జిల్లాల వారీగా పోస్టుల వివరాలు..



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం 11,062 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ మొత్తం పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 పోస్టులు ఉన్నాయి. జిల్లాల వారీగా పోస్టులను పరిశీలిస్తే.. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 176 ఉన్నాయి. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 26 పోస్టులు ఉన్నాయి. ఇక ఎస్‌జీటీ పోస్టుల విషయానికి వస్తే అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 537 పోస్టులు ఉండగా, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లాలో 21 ఉన్నాయి.

# ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం లో మెరిసిన గురుకుల ఆణి ముత్యాలు



**- అక్కెనపల్లి మీనయ్య**

**- గురుకుల డిగ్రీ అధ్యాపకులుగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు**

**- తెలిపిన నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం, ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం, నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆన్లైన్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు గురుకుల డిగ్రీ అధ్యాపకులుగా ఉద్యోగాలు సాధించడాన్ని అభినందిస్తున్నామని ట్రస్ట్ కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య, ఫ్యాకల్టీలు భాస్కర్ రెడ్డి, సుల్తానా, డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ కే శ్రీనివాసు, డాక్టర్ సరస్వతి, డాక్టర్ కృష్ణవేణి తో పాటు ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం యాజమాన్యం నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

నల్లగొండ లోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం నేపథ్యంలోని నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆన్లైన్ కోచింగ్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు ఈ రోజు ప్రకటించిన ఫలితాలలో గురుకుల డిగ్రీ కళాశాలల అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా ఎక్కువ సంఖ్యలో ఎంపికైన వారిలో బుగ్గా నరేందర్, కిరణ్ కుమార్, రమావత్, నీల కుమారి, రాజు సిరివిల్ల, సాహితీ ముక్కెర, సవిత. టి మరియు సుష్మ.జి ఉన్నారు. దీనితోపాటు గురుకులాలకు సంభందించి ఇంతకు ముందే ప్రకటించిన సోషల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ శిక్షణ పొందిన మా స్టూడెంట్స్ లక్ష్మన్ మేతరి, మమత బోగ, ప్రేమలత దేశపాక, రాఘవేందర్, జి, రమావత్ తిరుపతి, సృజన మొర్సు ఎంపిక కావడం పట్ల ఫోరమ్ బాధ్యుల హర్షం వ్యక్తం చేశారు. విజ్ఞాన కేంద్ర బహుముఖ సేవలను అందిస్తూ పేద ప్రజల, విద్యార్థుల ఆదరాభిమానాలను చూరగొంటూ కార్యకలాపాలను విస్తృతం చేస్తున్నదని ట్రస్ట్ కార్యదర్శి నంద్యాల నర్సింహారెడ్డి, కోశాధికారి జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ కార్య నిర్వాహక కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు.

# పరీక్షలంటే భయాన్ని వీడాలి...




**- పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు**

పెబ్బేరు, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): పరీక్షలంటే విద్యార్థులు భయాన్ని వీడాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం, రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశించేందుకు అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి తెలియజేశారు. పదవ తరగతి తర్వాత అందరికీ అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో పాలిటెక్నిక్ విద్య ఒక బంగారు బాటగా ఉపయోగపడుతుందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఫ్యాకల్టీ అనిల్ గౌతం, అర్పుత్ విద్యార్థులనుదేశించి తెలియజేశారు. పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉచితంగా ఫీజు రీయింబర్స్మెంట్ తో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ద్వారా ఈ ఎంపిక ఉంటుందని, ఈ పరీక్షలను మే నెలలో నిర్వహిస్తారని, ఇందుకు అప్లై చేసేందుకు ఏప్రిల్ 22 వరకు గడువు ఉన్నదని తెలియజేశారు. ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఎన్ విజయకుమార్, రాజశేఖర్ గౌడ్, నాగన్న, పిఈటి ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసిన క్రైస్తవ సంఘాల నాయకులు

**- క్రైస్తవ మత సమస్యలు సీఎం కి విన్నపించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నల్గొండ జిల్లా సిసిటి చైర్మన్**

**- పోకల అశోక్**

హైదరాబాద్, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): డా. బిఆర్. అంబేద్కర్ సచివాలయం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నీ ఏఐసిసి మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ థామస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు నల్గొండ ఉమ్మడి జిల్లా





మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి, మెదక్ జిల్లా క్రైస్తవ సంఘాల చైర్మన్ బియస్. రూబెన్, టిసిడబ్ల్యుఏ చైర్మన్ నల్లిమెల్లి మోసెస్, ఎన్సిసి ఛైర్మన్ మర్రి రాజు, జయరాజ్, హెూనోక్, జాన్సన్, యాకోబు, పాస్టర్స్ లు మర్యాద పూర్వకంగా కలసి క్రైస్తవుల సమస్యల పై వినతి పత్రం అందజేసి విన్నపించారు. ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నట్లు తెలియజేశారు. అనంతరం ఏఐసిసి మైనార్టీటీల వైస్ ప్రెసిడెంట్ అనిల్ థామస్ కు నల్గొండ జిల్లా సిసిటి.చైర్మన్ పోకల అశోక్ పుష్ప గుచ్చం అందించినారు.

# జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి రంగం సిద్ధం

**- మార్చి 05 న సీఎంతో మీటింగ్**

**- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల సమస్యలపై మార్చి 5న సీఎం రేవంత్ మీటింగ్ నిర్వహించనున్నారని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పదవీ బాధ్యత స్వీకరించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 'హైదరాబాద్ కు 4 వైపులా జర్నలిస్టులకు ఇండ్ల జాగాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. జవహర్ లాల్ సొసైటీ కేస్ క్లియర్ అయిన గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఆ విషయం అల్లం నారాయణ కూడా ఒప్పుకున్నారని తేల్చి చెప్పారు. హెల్త్ కార్డ్ లు




పని చేసేలా సీఎంతో మాట్లాడుతాన్నారు. -అవాస్తవాలు మాట్లాడితే ఎవరు ఒప్పుకోరు. సోషల్ మీడియా పెద్ద ప్రమాదకరంగా మారింది. జర్నలిస్టుల ప్రమాణాలు పెంచుతా' అని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం






రాజాపేట, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యా బోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా ఎర్రగుంట ఐశ్వర్య, ఎంఈఓ గా భూపతి స్పందన, ఎంపీడిఓ గా మహేందర్, ఎమ్మార్వో గా భవ్య, డీఈవోగా సుప్రీత, ఆర్డీవో గా శివప్రసాద్, కలెక్టర్ గా నంద హర్షిని, ఎమ్మెల్యేగా భాను, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కె ఐశ్వర్య, తదితర పాత్రలను పోషించారు. ఈ సందర్భంగా వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- బారాస ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు**

**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన**

**- డాక్టర్ జి చిన్నారెడ్డి**

**- రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్.**





వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు జరుపుతున్నారు. వారందరికీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారురేవల్లి మండలం జడ్పిటిసి సభ్యులు భీమయ్య, భాస్కరరావు, మాజీ సర్పంచ్ జానకి రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గోపాల్పేటు చందాపురం సహదేవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ చందాపురం గ్రామ యువకులు, యాదవ సంఘం అధ్యక్షులు చిరంజీవి, మణిగిల్ల మోజెర్ల నాగరాజు, సర్పంచ్ మోజర్ల బృందం గోపాల్ నాయక్, పామిరెడ్డిపల్లి ముందర తండా బృందం, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్, వారి బృందం, ఆల్వాల లక్ష్మీకాంత రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ వారి బృందం పెబ్బేరు తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, జనంపేట మహేశ్వర్ రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన వివిధ గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో ఏఐపిసి నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజీవ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, పెంటన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఐ సత్య రెడ్డి, వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, రేవల్లి చిన్నారెడ్డి, గోపాల్పేట జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వనపర్తి సింగిల్ విండో డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించి, విధులకు హాజరయ్యేలా చూడాలి

**- విద్యార్థులు వంట చేసుకొని తిని సమయానికి పరీక్షకు హాజరు కాలేని పరిస్థితి**

**-గిరిజన సంక్షేమ అధికారులే బాధ్యత వహించాలి**

**- జిల్లా కలెక్టర్ కు వామపక్ష విద్యార్థి సంఘాల వినతిపత్రం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): పాల్వంచ నూతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యూ, పిడిఎస్ యూ విద్యార్థి సంఘాలు హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, జిల్లా అధ్యక్షురాలు కె సంధ్య, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎ.సాంబ, పిడిఎస్ యూ జిల్లా కోశాధికారి జె గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో వర్కర్స్ పెండింగ్లో ఉన్న 18 నెలల కాలం వేతనాలు చెల్లించాలని కోరారు, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు జరుగుతున్నందున గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో నివాసం ఉంటున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు వండే వారు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారని, విద్యార్థులు వసతి గృహం వదిలి ఇండ్లకు



వెళ్తున్నారని అన్నారు. వంట విద్యార్థులే చేయడం కారణంగా ఉడికి, ఉడకని అన్నం తిని అనారోగ్యానికి గురై పరీక్షలు కూడా రాయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పందించి, తీవ్ర సమస్యగా పరిగణించి ప్రభుత్వానికి లేఖ రాసి, తక్షణ పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. గత ఆరు నెలల కాలంగా ఫైనాన్స్ విభాగం అప్రూవల్ పొందని 30 కోట్ల రూపాయల చెక్కును ఆశగా చూపి, వర్కర్లు అధికారులు మోసం చేస్తున్నారని అన్నారు. తక్షణమే వర్కర్ల సమస్యలు పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి సమస్య తలెత్తినా అధికారులే పూర్తి భాధ్యత వహించాలని అన్నారు. సమస్య తక్షణమే పరిష్కరించకపోతే అధికారులను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.

# అనుమానంతో స్తంభానికి కట్టేసిన గ్రామస్తులు

రాజాపేట, ఫిబ్రవరి 29(తీన్మార్ న్యూస్): పిల్లల్ని ఎత్తుకెళ్లే వ్యక్తులుగా అనుమానించిన బొందుగుల గ్రామస్తులు ఇద్దరు వ్యక్తుల్ని స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. గురువారం ఓ కంపెనీ సెల్ టవర్ కెపాసిటీ పెంచేందుకు సంబంధిత అధికారుల ఆదేశాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్ పై రాజపేట మండలం, బొందుగుల గ్రామానికి వచ్చారు. అదే సమయంలో ఇద్దరు చిన్నారులు భయపడి పిల్లల్ని ఎత్తుకెళ్లే వ్యక్తులుగా అభిప్రాయపడి ఇంట్లోకి వెళ్లి పలువురికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో సదరు ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పిల్లల్ని ఎత్తుకెళ్లే వారిగా భావించి వారి వెంట ఉన్న బ్యాగులను సోదా చేశారు. బ్యాగులో సెంటు వెదజల్లే స్ప్రే బాటిల్ ఉండడంతో అనుమానంతో కరెంటు స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. తాము దొంగలం కాదని, ఉన్న విషయాన్ని చెప్పడంతో సంబంధిత వ్యక్తులు పోలీస్ స్టేషన్కు వచ్చి పూర్తి వివరాలు ఆధారాలు చూపించి ఇద్దరు వ్యక్తులను వెంట తీసుకెళ్లారు. దీంతో విషయం సమాప్తం అయింది. సోషల్ మీడియా ద్వారా ఇరుగుపొరుగు ప్రాంతంలో పిల్లల్ని ఎత్తుకెళ్లే వారు చోరీలకు పాల్పడేవారు సంచరిస్తూన్నారనే అనుమానంతో గ్రామస్తులు ఈ విధంగా స్పందించారు.



# 9 ఏళ్ల తర్వాత ఢిల్లీలో సరికొత్త వాతావరణం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాతావరణ పరిస్థితులు మెరుగుపడు తున్నాయి. పొల్యూషన్‌తో గత కొన్నేళ్లుగా హడలెత్తిపోతున్నారు. ఢిల్లీ అంటేనే ఊపిరిపీల్చుకునే పరిస్థితులు ఉండేవి కావు.

ప్రజలు నానా ఇబ్బందులు పడుతుండే వారు. కానీ ఈనెలలో మాత్రం ఢిల్లీ సరికొత్త రికార్డ్‌ను నమోదు చేసింది. గత 9 సంవత్సరాల్లో లేని గాలి నాణ్యత.. ఈనెలలోనే నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వెల్లడించింది. ఫిబ్రవరిలో గాలి నాణ్యత సూచిక 200 కంటే తక్కువగా నమోదైనట్లుగా తెలిపారు. గతంలో అయితే %ూాు×% 400 నమోదు అయిందని పేర్కొన్నారు. తొమ్మిదేళ్లలో ఇదే అత్యుత్తమంగా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చెప్పుకొచ్చింది. ఇక ఈ సంవత్సరం ఫిబ్రవరిలో 32.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది 2013 తర్వాత ఇదే అత్యధికమని పేర్కొంది. పొల్యూషన్ కారణంగా అనేక రోజులు స్కూళ్లకు సెలవులు ఇచ్చిన




దాఖలాలు ఉన్నాయి. అంతేకాకుండా వాహనాలకు సరి–బేసి విధానాన్ని కూడా ఢిల్లీ ప్రభుత్వం అమలు చేసింది. మొత్తానికి 9 ఏళ్ల తర్వాత వాతావరణం కుదిటపడడంతో ఢిల్లీ వాసులకు ఇది శుభపరిణామమే.

# హెచ్‌ఎమ్‌డీఏలో విజిలెన్స్ సోదాలు

**– విలువైన ఫైల్స్‌పై విచారణ 50 మంది బృందంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు**

**– చెరువులు, ప్రభుత్వ భూముల, హైరైజ్ పర్మిషన్లపై పరిశీలన**

**– పలు ఫైల్స్‌పై అనుమానాలు వ్యక్తం**

**– కొంత మంది అధికారులపై కేసులు నమోదయ్యే అవకాశం**

hmda Growing Global
HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ

రంగారెడ్డి : హెచ్‌ఎమ్‌డీఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. పలు కీలకమైన ఫైల్స్‌ను పరిశీలించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు బయ టపెట్టేందుకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు హెచ్‌ఎమ్‌డీఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేపట్టడంతో అధికారులు బెంబేలెత్తిపోతున్నారు. సచివాలయంలో హెచ్‌ఎమ్‌డీఏ, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష జరుపుతున్న సమయంలోనే విజిలెన్స్ అధికా రులు హెచ్‌ఎమ్‌డీఏలో సోదాలు నిర్వహిం చడం చర్చనీయాంశంగా మారింది. మరో రెండు రోజుల పాటు జీహెచ్‌ఎమ్‌సీ, జిల్లా టౌన్ ప్లానింగ్ కార్యాలయాల్లో సైతం సోదాలు నిర్వహించే అవకాశం ఉన్నట్టు సమాచారం. గత పదేండ్లలో ఇచ్చిన పర్మిషన్లలో ముఖ్యమైన వాటిపై విచారణ జరుగుతున్నట్టు తెలుస్తోంది. హెచ్‌ఎమ్‌డీఏ పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారం సమారు 3500 చెరువులు ఆన్‌లైన్ డేటా నుంచి మాయమైనట్టు గుర్తించారు. అలాగే, హెచ్‌ఎమ్ డీఏ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా పెట్టిన వాటికి.. ప్రభుత్వ అధికారులు పర్మిషన్లు ఎలా ఇచ్చారన్నదానిపై ప్రభుత్వం పలు కీలకమైన ఫైల్స్‌పై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టినట్టు సమాచారం. ఈ విచారణలో విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు మాయం చేసి లేఅవుట్, అపార్ట్‌మెంట్స్ నిర్మించడానికి పర్మిషన్లు ఎట్లా ఇచ్చారన్నదానిపై ఆర తీసినట్టు తెలుస్తోంది. ఏ నిబంధనాల ప్రకారం ఇచ్చారన్నదానిపై హెచ్‌ఎమ్‌డీఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు ఒక్కో ఫైల్‌పై అధికారులను ప్రశ్నించారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన హెచ్‌ఎమ్‌డీఏ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఎంత మంది అధికారులు పని చేశారు. ఏయే ఫైల్స్ క్లియర్ చేశారన్నదానిపై ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ హెచ్‌ఎమ్ డీఏ కార్యాయంలో సుమారు 50 మంది విజిలెన్స్ అధికారుల బృందంతో ప్రభుత్వం తనిఖీలు చేపట్టింది. హెచ్‌ఎమ్‌డీఏ ప్లానింగ్ డైరెక్టర్స్ కార్యాలయాల్లో, ప్లానింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్స్‌ను విచారించినట్టు సమాచారం. ఇందులో పలు కీలకమైన ఫైల్స్‌లో తప్పులు దొర్లినట్టు విజిలెన్స్ అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. అయితే తప్పుడు పర్మిషన్లు, ఆన్‌లైన్ పర్మిషన్లు కాకుండా, చేతి రాతలతో ఇచ్చిన పర్మిషన్లు సైతం ఉన్నట్టు సమాచారం. అక్రమ పర్మిషన్ల విషయంలో పలువురు అధికారులపై కేసులు నమోద య్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరో రెండు రోజులు పాటు జీహెచ్‌ఎమ్‌సీ, జిల్లా టౌన్ ప్లానింగ్ కార్యాలయాలపై సైతం విజిలెన్స్ సోదాలు నిర్వహించనున్నట్టు సమచారం.

# మహిళలను రైతులుగా గుర్తించాలి

**డాక్టర్ రుక్మిణీ రావు**

సిద్దిపేట: మహిళలను రైతులుగా గుర్తించాలని మహిళా రైతుల హక్కుల వేదిక జాతీయ నాయకులు డాక్టర్ రుక్మిణీరావు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీటీసీ భవనంలో మకాం (మహిళా రైతుల హక్కుల వేదిక) సంస్థ ఆధ్వర్యంలో మకాం జాతీయ నాయకురాలు ఆశాలత అధ్యక్షతన మహిళా రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో మహిళా రైతులపై వ్యవస్థీకృత హింస అనే అంశంపై మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలలో విస్తృతమైన అధ్యయనం చేసినట్లు తెలిపారు.

2022–23 సంవత్సరాలలో సోపేకం, మకాం సంస్థలు సర్వే నిర్వహించి, వ్యవసాయంలో పనిచేస్తున్న మహిళలు కుటుంబంలోనూ పని స్థలాలలోనూ ఎదుర్కొంటున్న వేధింపుల, హింస రూపాలు వాటి స్వభావం, వ్యవసాయ సంక్షోభానికి మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం వంటి విషయాలపై సర్వే జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలలో వివక్ష మొదలైనవి లోతుగా అర్థం చేసుకోవడానికి సర్వే చేశారన్నారు. సర్వేలోని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన విధాన మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. తమ అధ్యాయంలో ఉమ్మడి మెదక్ జిల్లాను ఎంచుకోవడానికి కారణం, ఇక్కడ రైతు ఆత్మహత్యలు ఎక్కువ జరగటం, గత పది ఏళ్లలో వేలాది ఎకరాల వ్యవసాయ భూములు సాగునీటి ప్రాజెక్టుల కింద ముంపునకు గురికావడం, దానివల్ల ఆ కుటుంబాల మహిళలు వ్యవసాయంపైన




ఆధారపడ్డ మహిళలు ఎక్కువగా బాధింపబడ్డారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలలో చేసిన సర్వేలో మొత్తం మహిళలలో 58 శాతం 18 నుండి 40 ఏళ్ల వయసు వాళ్ళు ఉండగా 42 శాతం మహిళలు 41 నుండి 59 ఏళ్ల వయసులో ఉన్నారన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం గ్రామీణ మహిళలలో సగటున అక్షరాస్యత 51.7 శాతం ఉ ండగా మా సర్వేలో పాల్గొన్న మహిళలలో 68 శాతం అక్షరాస్యులు కాదని తెలిసిందన్నారు. 78.8 శాతం మంది మహిళలకు 18 సంవత్సరాల లోపే వివాహం జరిగినట్లు తెలిపారు. మహిళ రైతుల సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివకుమార్, ఉషాసీతా లక్ష్మీ, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి, వంగ పల్లి పద్మ, సీసీసీ జిల్లా కో– ఆర్డినేటర్ అందె ప్రవీణ్, సఖి నిర్వాకురాలు స్వరూప రాణి, శ్వేతా, సుజాత పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీనా?బొందల గడ్డనా?

**– టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ఎద్దేవా**

హైదరాబాద్: 'మేడిగడ్డనా? బొందలగడ్డనా? ఏం పీకడానికి మేడిగడ్డకు పోతున్నారు' అంటూ మాజీ సీఎం కేసీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డనో, బొందలగడ్డనో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎంగా పని చేసిన ఓ వ్యక్తి అలాంటి మాటలు మాట్లాడటం సమంజసమేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 70 ఏండ్ల కేసీఆర్‌కే అంత కోసం వస్తే%ూా%యంగ్ డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆవేశం రాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని బయటపెట్టడానికే తాము మేడిగడ్డకు వెళ్లామని తెలిపారు. 'కేటీఆర్, మీ నాన్నకు అలా మాట్లాడకూడదని బుద్ధి చెప్పాలి' అని సూచించారు. అది బొందల గడ్డ కాదని, మేడిగడ్డ ప్రాజెక్టు అని వివరంగా కేసీఆర్‌కు చెప్పాలంటూ హరీశ్‌రావుకు సూచించారు. ఈ విషయాన్ని బొందలగడ్డతో పోల్చిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేడిగడ్డకు రమ్మన్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇప్పుడు బీఆర్ఎస్‌మీరు రమ్మంటే తామెందుకు వస్తాం? అని కౌంటర్ ఇచ్చారు. కడియం శ్రీహరి గురించి మాట్లాడటం సమయం వృథా అని, బాల్క సుమన్ ఒక బచ్చా అని ఎద్దేవా చేశారు. శ్రీరాముడు బీజేపీలో కొంతమందికే దేవుడా? అని ప్రశ్నించారు. శ్రీరాముడు తన తల్లిని గౌరవించే మహానుభావుడని, తల్లి మాటలు కాదనకుండా వనవాసానికి పోయిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కానీ బండి సంజరులో రాముడి విలువలు ఏమాత్రం లేవని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై చేసిన వ్యాఖ్యలకు బండి సంజరు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాముడికున్న చరిత్రను దిగజారుస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.




**మేడిగడ్డ పర్యటన ఎందుకోసం? బీఆర్ఎస్ నేతలకు నిరంజన్ ప్రశ్న**

మేడిగడ్డ ప్రాజెక్టు పర్యటన ఎందుకోసం చేయబోతున్నారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. ఆ పార్టీ ఈ పేరుతో మరో కొత్త డ్రామాను ప్రారంభించిందని ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎల్‌ఆర్ఎస్‌కు దరఖాస్తు రుసుం తీసుకోవద్దంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సలహాలు ప్రభుత్వం ఇవ్వడం హాస్యస్ప దమని విమర్శించారు. అందుకోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రుసుం తీసుకున్నదని ప్రశ్నించారు. మేడిగడ్డకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలను తీసుకెళ్లినప్పుడు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ప్రజల దృష్టిని మరల్చేం దుకే బీఆర్ఎస్ మేడిగడ్డ పర్యటనకు వెళు తున్నారని ఎద్దేవా చేశారు.

# దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా మైనార్టీలు

**– మోడీ హయాంలో భయానక పరిస్థితులు**

**– పాలకులే ఘర్షణలకు కారణమవుతున్నారు**

**– మణిపూర్, గుజరాత్ అల్లర్లే సాక్ష్యం**

**– కేసీఆర్‌కు ఓటేస్తే– మోడీకే ప్రయోజనం**

**– కేంద్రంలో లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించండి : క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: మైనార్టీలు దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా బ్రతికే పరిస్థితులు దాపురించాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మత సామరస్యాన్ని ప్రోత్సహించాల్సిన పాలకులే ఘర్షణలకు కారకులు అవడం దురదృష్టకరమని అన్నారు. బుధవారం నాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా దేశంలో మైనార్టీల అభద్రతాభావ జీవనంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత భయానక పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మైనార్టీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణిచివేసేవారని, కానీ ఇప్పుడు పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకు కారణమవుతున్నారని చెప్పారు. దీనికి మణిపూర్, గుజరాత్ ఘటనలే ప్రత్యక్ష ఉదాహరణలనీ, ఈ స్థితి దేశ శ్రేయస్సుకు మంచిది కాదనీ, పరమత సహనం పాటించాలని అభిప్రాయపడ్డారు. యూపీఏ పదేండ్ల కాలంలో రాహుల్‌గాంధీ కావాలనుకుంటే ప్రధానమంత్రి అయ్యేవారనీ, కానీ ఆయన ఏనాడూ పదవిని ప్రేమించలేదన్నారు. ప్రజలను ప్రేమించడం, వారందర్నీ కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమని వివరించారు. దానికోసమే రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర చేపట్టారనీ, ఇప్పుడు రెండో



విడతలో మణిపూర్ నుంచి గుజరాత్ వరకు యాత్ర చేస్తున్నారని తెలిపారు. ఘర్షణలు చోటుచేసుకుంటున్న మణిపూర్‌కు ప్రధానమంత్రి, కేంద్ర హోంశాఖ మంత్రి వెళ్లలేదనీ, రాహుల్ గాంధీ వెళ్లడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి ఘర్షణలను నిరోధించాయని గుర్తుచేశారు. తెలంగాణలో లౌకిక ప్రభుత్వం ఏర్పడిందనీ, కేంద్రం లోనూ లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. జాతీయ స్థాయి ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ఔచిత్యం లేదనీ, ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే సీట్లన్నీ నరేంద్ర మోడీకి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 2014లో 11, 2019లో 9 ఎంపీ సీట్లు గెలిచారనీ, ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు, జీఎస్టీ, నోట్ల ఉపసంహరణ, రైతు వ్యతిరేక బిల్లులకు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతి దశలోనూ కేసీఆర్ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారుకు మద్దతుగా నిలిచారని అన్నారు. ఈ నేపథ్యంలో ఓట్ల చీలికకు అవకాశం ఇవ్వవద్దనీ, జాతీయస్థాయిలో లౌకిక ప్రభుత్వ ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రైస్తవ మైనార్టీలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మెదక్ డయాసిస్ బిషప్ పద్మారావు, రెవరెండ్ జాన్ జార్జ్, డాక్టర్ ఏఎమ్‌జే కుమార్, శ్యామ్ అబ్రహం, అనిల్ థామస్‌తో పాటు వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, ఇండిపెండెంట్ చర్చిల ప్రతినిధులు ఉన్నారు. చర్చిల ఆస్తుల ఆక్రమణ సహా పలు సమస్యలను వారు ముఖ్య మంత్రికి వివరించారు. వీటి పరిష్కారంపై సీఎంసానుకూలంగా స్పందించారు.

# శాంతిభద్రతలపై కేంద్రం పెత్తనమేంది?

**– ఎన్‌ఐఎ జోక్యాన్ని తెలంగాణ సర్కార్ అడ్డుకోవాలి**

**– అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలి : రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు**


హైదరాబాద్: సీనియర్ జర్నలిస్టు, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్‌పై ఎన్‌ఐఏ పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల అంశం రాష్ట్రాల పరిధిలోనిదనీ, దానిపై కేంద్ర ప్రభుత్వ పెత్తనమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్‌ఐఏ జోక్యాన్ని అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఎన్‌ఐఏ సోదాలు చేయకూడదు, కేసులు పెట్టకూడదు అని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వేణుగోపాల్ ఇంటిపై ఫిబ్రవరి ఎనిమిదో తేదీన ఎన్‌ఐఏ దాడి చేసి, అతని సెల్ ఫోన్ ఎత్తుకుపోయిన నేపథ్యంలో 'జర్నలిస్టులపై ఎన్‌ఐఎ దాడులను ఖండించండి' అనే పేరుతో వీక్షణం కలెక్టివ్ ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిం చారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..పాలకుల లోపాలను ఎత్తిచూపుతూ మెరుగైన సమాజ నిర్మాణానికి సూచనలు చేసే జర్నలిస్టులపై ఎన్‌ఐఏ దాడులు చేయడం సరిగాదన్నారు. పాలకపక్షాలను ప్రశ్నిస్తే దేశద్రోహులని ముద్ర వేస్తారా? అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ హరగోపాల్, వేణుగోపాల్‌పై కేసులను ఎత్తివేయించాలనే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.. పౌరహక్కుల నేత, ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తున్నదనీ, వాటిని రాజకీయ ప్రయోజ నాల కోసం వాడుకుంటున్నదని విమర్శించారు. చివరకు జర్నలిస్టుల భావప్రకటనా స్వేచ్ఛ మీదా దాడి చేస్తున్నారనీ, వీటిని సమాజంపై దాడిగా చూడాలని చెప్పారు. ప్రత్యామ్నాయ భావజాల విస్తరణకు ఫాసిజం అంగీకరించదనీ, అందులో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని అన్నారు. వీక్షణం సంపాదకుడితో పాటు అనేక మంది మీద గత ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలనీ, ఉపా వంటి అక్రమ చట్టాలను ఉపయోగించవద్దని సూచించారు. రాజ్యాంగ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్‌ఐఏను రాష్ట్రాల్లోకి చొరబడకుండా అడ్డుకోవాలని పౌరసమాజానికి పిలుపునిచ్చారు. ఆంధ్రజ్యోతి పత్రిక సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒకప్పుడు స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించే వెసులుబాటు ఉన్న ఏకైక వృత్తిగా



ఉండిన జర్నలిజం పదేండ్లల్లో ఆ స్థానాన్ని పోగొట్టుకున్నదన్నారు. విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టు సిద్ధిఖీ కప్పన్‌ను తప్పుడు కేసులో ఏండ్ల తరబడి జైలులో నిర్బంధించిన పరిణామాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాలకులు జర్నలిస్టుల విశ్వసనీయతను పోగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారనీ, అందులో భాగంగానే దాడులు, తప్పుడు కేసుల బనాయింపులు జరుగుతున్నాయని చెప్పారు. సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ..రాష్ట్ర జాబితాలోని శాంతిభద్రత విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ఇది సమాఖ్య స్ఫూర్తిని అవమానించడమేనన్నారు. టెర్రరిస్టులపై పెట్టాల్సిన కేసులను జర్నలిస్టులపై ఎందుకు మోపుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. వీక్షణం సంపాదకుడిపై కేసు, దాడులనేవి పాలకులందరిలోనూ పెరిగిపోతున్న అసహనానికి నిదర్శనమన్నారు. వారు భిన్నాభిప్రాయాలను సహించలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. భీమాకోరేగావ్ లాంటి హాస్యాస్పద కేసు ప్రపంచ చరిత్రలో ఎక్కడా నమోదు కాలేదని విమర్శించారు. సీనియర్ జర్నలిస్టు కల్లూరి భాస్కరం మాట్లాడుతూ.. వేణుగోపాల్‌ను సొంతింటిలో నాలుగుగంటల పాటు ఎన్‌ఐఏ వేధించడాన్ని ఖండించారు. నేడు దేశంలో పౌరుల హక్కులపై దాడి జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొన్ని వందల మంది మీద ఇటువంటి తప్పుడు కేసులు బనాయించిందనీ, కొత్త ప్రభుత్వం ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటున్నది గనుక ఆ కేసులన్నింటినీ సమీక్షించి, ఉపసంహరించుకోవాలని కోరారు. ఎ.నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనం సాక్షి ఎడిటర్ ఎం.రహమాన్, జర్నలిస్టు సంఘం నాయకులు మారుతీసాగర్, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఊర కుక్కల దాడిలో జింక మృతి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 29 : ఊర కుక్కల దాడిలో జింక మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని ఫత్తేపూర్ మైసమ్మ ఆలయ సమీపంలో ఉన్న అడవిలో గురువారం చోటు చేసుకున్నది. ఫారెస్ట్ అధికారుల కథనం మేరకు.. అడవిలో కొంత కాలంగా జింకలు, అడవి పందులు, నెమళ్ల సంఖ్య బాగా పెరిగింది. ఈ క్రమంలో గురువారం ఉదయం చుక్కల జింక అటవీ ప్రాంతంలో తిరుగుతుండగా.. ఆలయ ఆవరణలో ఉన్న ఊర కుక్కలు గమనించి మూకుమ్మడిగా దాడి చేశాయి. దీంతో జింక అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు కృష్ణయ్య, సుకన్య ఘటనా స్థలికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ రాంప్రసాద్ సమక్షంలో జింకకు పోస్టుమార్టం చేశారు. కుక్కల



దాడిలోనే జింక మృతి చెందినట్లు పోస్టుమార్టంలో తేలిందని బీట్ ఆఫీసర్ సుకన్య తెలిపారు.

# రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

మద్నూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలు లో భాగంగా గురువారం నాడు రెండో రోజు ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షలకు గాను మొత్తం విద్యార్థులు 1 62 మంది హాజరు కావలసి ఉండగా మొదటి పరీక్షకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెంట్ గంగాధర్ విలేకరులకు అందజేసిన నివేదికలో పేర్కొన్నారు.

పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

# వర్క్ ఫ్రం హోంకు స్వస్తి.. ఉద్యోగులు ఆఫీస్‌కు రావాల్సిందేనంటున్న కాగ్నిజెంట్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: టీసీఎస్ బాటలోనే కాగ్నిజెంట్ పయనించింది. వర్క్ ఫ్రం హోంకు స్వస్తి పలుకుతున్నట్లు, ఇక నుంచి వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రావాల్సిందేనని ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించారు కంపెనీ సీఈవో రవి కుమార్. అమెరికా ప్రధాన కేంద్రంగా ఐటీ సేవలు అందిస్తున్న కాగ్నిజెంట్‌కు..భారత్‌లోనే అతిపెద్ద కార్యాలయాలు, ఉద్యోగులు కలిగివున్నది. వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రావాలని తెలిపింది. కంపెనీకి భారత్‌లో 2.45 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.

# రిలయన్స్, డిస్నీ మధ్య భారీ డీల్.. రూ.70వేల కోట్లతో కొత్త సంస్థ




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: వాల్ట్ డిస్నీ కో, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య భారీ డీల్ కుదిరింది.

దీని ప్రకారం ఇరు సంస్థలు దేశంలోని తమ మీడియా కార్యకలాపాలను ఒక్కటి చేస్తున్నాయి. ఈ మేరకు ఒప్పందాలనూ బుధవారం ఆయా కంపెనీలు ప్రకటించాయి. విలీన సంస్థ విలువ రూ.70,352 కోట్లు (8.5 బిలియన్ డాలర్లు)గా ఉంటుందని అంచనా. కొత్త కంపెనీలో రిలయన్స్, దాని అనుబంధ సంస్థలకే మెజారిటీ వాటా దక్కనున్నది. 63.16 శాతం ఉంటుందని ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో రిలయన్స్, డిస్నీ పేర్కొన్నాయి.

డిస్నీకి మిగతా 36.84 శాతం వాటా ఉండనున్నది. ఇక ఇందులో రెండు స్ట్రీమింగ్ సర్వీసులు, 120 టెలివిజన్ చానల్స్ ఉంటాయి. ఈ క్రమంలో అతిపెద్ద ఓటీటీ సబ్‌స్క్రైబర్లున్న సంస్థగా కూడా రిలయన్స్, డిస్నీల విలీన సంస్థే నిలువనున్నది. కాగా, జీ-సోనీ రూ.80,000 కోట్ల డీల్ విఫలమైన నేపథ్యంలో దేశీయ మీడియా ఇండస్ట్రీలో రిలయన్స్-డిస్నీ డీల్ ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఇక విలీన సంస్థకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముకేశ్ అంబానీ భార్య నీతా అంబానీ చైర్‌పర్సన్‌గా ఉండనున్నారు. డిస్నీ మాజీ ఉన్నతోద్యోగి ఉదయ్ శంకర్ వైస్ చైర్మన్‌గా ఉంటారు.

రూ.11,500 కోట్ల పెట్టుబడులు

జాయింట్ వెంచర్‌లో దాదాపు రూ. 11,500 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది. సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి ఇతర ప్రత్యర్థి సంస్థల నుంచి మార్కెట్‌లో ఎదురయ్యే గట్టి పోటీని తట్టుకునేందుకు ఇది అవసరమని కూడా రిలయన్స్ భావిస్తున్నది.

నిజానికి ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో డిస్నీప్లస్‌హాట్‌స్టార్ పెయిడ్ సబ్‌స్క్రైబర్లు తగ్గిపోయారు. 5.5 కోట్ల నుంచి 4 కోట్లకు దిగజారారు. అయితే ఆయా క్రీడల ప్రత్యక్ష ప్రసారాల హక్కులను జియో సినిమా గెల్చుకోవడమే ఇందుకు కారణం.

ఈ నేపథ్యంలో తాజా డీల్‌తో ఇరు సంస్థలు ఏకమవుతుండటం ఆయా యాజమాన్యాలకు కొత్త జోష్‌నిస్తున్నది. ప్రస్తుతం రిలయన్స్ మీడియా వెంచర్స్ అన్నీ నెట్‌వర్క్ 18లోనే ఉన్నాయి. టీవీ18 న్యూస్ చానల్స్, కలర్స్ బ్రాండ్‌లో నడుస్తున్న చానల్స్, ఇతర స్పోర్ట్స్ చానళ్లూ ఇందులోనే ఉన్నాయి. సీఎన్‌బీసీ/సీఎన్ఎన్‌న్యూస్, మనీకంట్రోల్.కామ్, బుక్‌మైషో, ఇతర మ్యాగజైన్లూ నెట్‌వర్క్ 18లో భాగమే. అలాగే రిలయన్స్‌కు వేరుగా జియోస్టూడియోస్ పేరుతో ఓ సినీ ప్రొడక్షన్స్ విభాగం కూడా ఉన్నది. స్టాక్ మార్కెట్ నమోదిత కేబుల్ పంపిణీ కంపెనీలైన డెన్, హాథవేల్లోనూ రిలయన్స్‌కు మెజారిటీ వాటాలున్న సంగతి విదితమే.

# సీ4ఐఆర్ ఆరోగ్యరంగంలో మైలురాయి

**గ్రామాల్లో మెరుగైన వైద్యసౌకర్యాలు అందించడమే లక్ష్యం**

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు**

**ముగిసిన బయో ఏషియా సదస్సు**

**లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం అవతరించింది.**

**రోగులకు నూతన థెరపీ పద్ధతిన చికిత్స అందిస్తుండటంతో వేగవంతంగా రికవరి అవుతున్నారు.**

**- మెడ్‌ట్రానిక్స్ చైర్మన్ జియోఫ్ మార్తా**




హైదరాబాద్, ఫిబ్రవరి 29: రాష్ట్రంలో నాలుగో పారిశ్రామిక విప్లవం(సీ4ఐఆర్)తో ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య సాంకేతికత రంగంలో సరికొత్త మైలురాయిని నిర్దేశిస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సులో భాగంగా బుధవారం జరిగిన 'వరల్డ్ ఎకనమిక్ ఫోరం తెలంగాణ సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన (సీ4ఐఆర్)ను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధించినప్పటికీ, ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

మరోవైపు, సీ4ఐఆర్ ద్వారా రాష్ట్రం మూడు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించిందని, వీటిలో జీవనోపాధి, అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను అందించడం, ప్రజలకు కచ్చితమైన వైద్య సదుపాయాలను కల్పించేందుకుగాను హెల్త్ ప్రొఫైలింగ్, క్లినికల్ రిజిస్ట్రీని రూపొందించడంతో త్వరితగతిన వైద్యాన్ని అందించేందుకు వీలు పడనున్నదన్నారు. అంతేకాకుండా ఆర్‌అండ్‌డీతోపాటు తయారీ, హెల్త్‌టెక్‌లో 10 వేలకు పైగా కొత్త ఉద్యోగావకాశాలను సృష్టించడం, 20-25 కంపెనీలు, స్టార్టప్‌లను అభివృద్ధి చేయడం, విభిన్నమైన ఆలోచనలను రూపొందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. లైఫ్ సైన్స్‌లో 50 వేల విద్యార్థులకు శిక్షణ

వచ్చే ఐదు నుంచి ఆరేండ్లలో రాష్ట్రంలో 50 వేల మంది పట్టభద్రులకు లైఫ్ సైన్స్ రంగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు శ్రీధర్ బాబు ప్రకటించారు. లైఫ్ సైన్సెస్ రంగానికి భవిష్యత్తు ఉంటుందన్న అంచనాతో ముందుకు సాగుతున్నట్లు, త్వరలో పైలెట్ బ్యాచ్‌ను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. రెండు ప్రత్యేక కోర్సులైన మెడికల్ కెమిస్ట్రీ, అనలిటికల్ కెమిస్ట్రీ విభాగాల్లో క్లినికల్ రిజిస్ట్రీని కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇక రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు బయో ఏషియా బుధవారంతో విజయవంతంగా ముగిసింది.

# మార్చి 1 నుంచి కొత్త నిబంధనలు..లేకుంటే ఇబ్బంది పడాల్సిందే!

ప్రతి నెల మొదటి తేదీన డబ్బుకు సంబంధించిన అనేక నియమాలలో మార్పులు జరుగుతుంటాయి. ఇవి మీ జేబు, జీవితంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. మార్చి 1, 2024 నుండి అనేక నియమాలు మారబోతున్నాయి.

ఎల్‌పిజి సిలిండర్ ధరలు ప్రతి నెలా మొదటి తేదీన నిర్ణయించబడతాయి. ఎల్‌పీజీ సిలిండర్ ఖరీదుగా మారిన ప్రభావం బడ్జెట్‌లో కనిపిస్తోంది. ఈ నిబంధనల గురించి తెలుసుకుందాం..

ఎల్పీజీ ధర: ఎల్‌పీజీ ధరలు ప్రతి నెలా మొదటి తేదీన నిర్ణయించబడతాయి. చమురు మార్కెటింగ్ కంపెనీలు దేశీయ వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను ప్రతి నెల మొదటి తేదీన నిర్ణయిస్తాయి.

వాణిజ్య సిలిండర్ల ధరలను కంపెనీలు పెంచవచ్చన్న అంచనాలు ఉన్నాయి. 14.2 కిలోల డొమెస్టిక్ ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.1053, ముంబైలో రూ.1052.50, బెంగళూరులో రూ.1055.50, చెన్నైలో రూ.1068.50గా ఉంది.

ఫాస్ట్ ట్యాగ్: ఫాస్టాగ్ కేవైసీ అప్‌డేట్ చేయడానికి చివరి తేదీని ఫిబ్రవరి 29గా నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (NHAI) నిర్ణయించింది. అంటే, మీ ఫాస్టాగ్ కేవైసీని రేపటిలోగా పూర్తి చేయండి. లేదంటే నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా మీ ఫాస్టాగ్‌ని డియాక్టివేట్ చేయవచ్చు లేదా బ్లాక్‌లిస్ట్ చేయవచ్చు.

సోషల్ మీడియా కొత్త నిబంధనలు: ప్రభుత్వం తాజాగా ఐటీ నిబంధనలను మార్చింది.

X, Facebook, YouTube, Instagram వంటి సోషల్ మీడియా యాప్‌లు ఈ నిబంధనలను అనుసరించాలి. మార్చి నుంచి సోషల్ మీడియాలో తప్పుడు వాస్తవాలతో కూడిన కంటెంట్ ప్రసారం చేస్తే, దానికి జరిమానా విధించవచ్చు. సామాజిక మాధ్యమాలను సురక్షితంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం.

జీఎస్టీ నిబంధనలు: జీఎస్టీ కొత్త నిబంధనల ప్రకారం రూ.5 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపారులు ఇప్పుడు ఇ-చలాన్ ఇవ్వకుండా ఇ-వే బిల్లు జారీ చేయలేరు. మార్చి 1 నుంచి వారి అన్ని రకాల వ్యాపార లావాదేవీలపై ఇది వర్తిస్తుంది.

జీఎస్టీ పన్ను విధానంలో రూ.50 వేల కంటే ఎక్కువ విలువైన వస్తువులను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పంపినప్పుడు ఈ-వే బిల్లును నిర్వహించడం తప్పనిసరి

ఎస్బీఐ: ఇక దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ కార్డులకు సంబంధించి కొత్త నిబంధనలను మార్చి నుంచి అమలు చేయనుంది. క్రెడిట్ కార్డుల మినిమమ్ డే బిల్ కాలిక్యులేషన్ ప్రక్రియలో పల మార్పులు చేసినట్లు తెలిపింది. కొత్త రూల్స్ మార్చి 15 నుంచి అమల్లోకి వస్తాయని ఎస్బీఐ స్పష్టం చేసింది. వ్యాపారులు: చాలా మంది వ్యాపారులు బీ2బీ, బీ2ఈ పన్ను చెల్లింపుదారులతో ఇ - ఇన్ వాయిస్ లతో లింక్ చేయకుండానే ఇ - వే బిల్లులు జారీ చేస్తూ లావాదేవీలు జరుపుతున్నారని కేంద్ర జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) గుర్తించింది. ఈ క్రమంలో ఇ - వే బిల్లులు, ఇ - చలాన్ల నమోదు సరిపోలడం లేదు. దీంతో నిబంధనలు మరింత కఠినతరం చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# హైదరాబాద్‌లో అపర కుబేరుడు.. ఐడీసీని సందర్శించిన బిల్ గేట్స్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: మైక్రోసాఫ్ట్ కో-ఫౌండర్ బిల్ గేట్స్.. హైదరాబాద్‌లోని ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్(ఐడీసీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా భారత్‌కు చెందిన పలువురు ఇంజినీర్లు, మైక్రోసాఫ్ట్ ఐడీసీ ఎండీ రాజీవ్ కుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గేట్స్ మాట్లాడుతూ..కృత్రిమ మేధస్సు పవర్‌గా భారత్ మారబోయే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. 1998లో హైదరాబాద్‌లో సంస్థ ఐడీసీ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవల 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఈ సెంటర్‌లో పరిశోధన, ఇంజినీరింగ్, డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా అజూర్, విండోస్, ఆఫీస్, బింగ్, కోపిలాట్, ఏఐ అప్లికేషన్స్‌లో ప్రపంచస్థాయి ఉత్పత్తులను మార్కెట్‌కు అందించిందని కుమార్ తెలిపారు. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల కూడా కృత్రిమ మేధస్సుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదిలో 75 వేల మంది మహిళా డెవలపర్లకు ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు కూడా.

# భాగ్యవంతుల భారత్.. గత ఏడాది దేశంలో 6 శాతం పెరిగిన శ్రీమంతులు

**దేశంలో 13,263 మంది అపర కుబేరులు**

**తాజా నివేదికలో నైట్ ఫ్రాంక్ వెల్లడి**

**ప్రపంచవ్యాప్తంగా 6 లక్షలపైనే**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: దేశంలో అపర కుబేరులు గత ఏడాది 6 శాతం పెరిగారు. 2023లో భారత్‌లో 13,263 మంది అల్ట్రా-హై నెట్ వర్త్ ఇండివీడ్యువల్స్ (యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ) ఉన్నట్టు తాజా నివేదికలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ తెలిపింది. 30 మిలియన్ డాలర్లు, ఆపై సంపద ఉన్నవారితో ఈ లెక్కను తేల్చింది. 'ది వెల్త్ రిపోర్ట్ 2024' పేరిట బుధవారం నైట్ ఫ్రాంక్ ఇండియా ఓ నివేదికను విడుదల చేసింది. నిరుడు దేశంలోని అపర కుబేరుల సంఖ్య 768 పెరిగిందని, 2022లో 12,495 మందే ఉన్నారని ఇందులో వెల్లడించింది. దీంతో 6.1 శాతం వృద్ధి నమోదైనట్టు పేర్కొన్నది.

2028కల్లా 20వేలకు..

మరో నాలుగైదేండ్లలో భారతీయ అపర కుబేరుల సంఖ్య ఇంకా పెరుగుతుందని, దాదాపు 20వేలకు చేరవచ్చన్న అభిప్రాయాన్ని ఈ సందర్భంగా వర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నైట్ ఫ్రాంక్ వ్యక్తం చేసింది. 2028కల్లా దేశంలో అల్ట్రా-హై నెట్ వర్త్ ఇండివీడ్యువల్స్ 19,908 మంది ఉండొచ్చని అంచనా వేసింది. ప్రస్తుత సంఖ్యతో పోల్చితే సుమారు 7వేల మంది పెరుగవచ్చని చెప్తున్నది.

లగ్జరీ ఉత్పత్తులపైనే ఆసక్తి

దేశంలోని అపర కుబేరులు తమ పెట్టుబడి పెట్టగలిగిన సంపదలో 17 శాతం లగ్జరీ ఉత్పత్తులకే కేటాయిస్తున్నారు. భారతీయ సంపన్నుల్లో అత్యధిక మంది వాచీలకు మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్టు తాజా నివేదికలో నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఆ తర్వాత ఆర్ట్స్, ఆభరణాలపై పెట్టుబడులకు ఇష్టపడుతున్నారు. క్లాసిక్ కార్లు నాల్గో స్థానంలో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో లగ్జరీ హ్యాండ్ బ్యాగులు, వైన్, అరుదైన విస్కీ, ఫర్నీచర్, రంగు వజ్రాలు, నాణేలున్నాయి. ఇక అంతర్జాతీయంగా చూస్తే ఎక్కువమంది అల్ట్రా-హై నెట్ వర్త్ ఇండివీడ్యువల్స్ లగ్జరీ వాచీలు, క్లాసిక్ కార్లపై ఇన్వెస్ట్ చేసేందుకు మక్కువ ప్రదర్శిస్తున్నట్టు తేలింది.

హౌజింగ్ ప్రాపర్టీస్‌పై..

భారతీయ సంపన్నులు తమ సంపదలో 32 శాతం.. దేశ, విదేశాల్లోని నివాస గృహాలకే పెడుతున్నారని నైట్ ఫ్రాంక్ ఇండియా ఈ సందర్భంగా రిపోర్టులో పేర్కొన్నది. దేశంలోని అల్ట్రా-హై నెట్ వర్త్ ఇండివీడ్యువల్స్ సగటున సుమారు మూడిండ్లు కలిగి ఉన్నారని.. రెండోది, ఆపై ఇండ్లకు ఆకర్షణీయ స్థాయిలో అద్దెలను అందుకుంటున్నారని వెల్లడించింది. ఇక ఈ ఏడాది సుమారు 12 శాతం అపర కుబేరులు కొత్త ఇంటిని కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు కూడా చెప్పింది. గత ఏడాది కూడా ఇంతే స్థాయిలో అపర కుబేరులు తమ నూతన గృహాలను కొన్నారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో ఈ ఏడాది 24 శాతం అల్ట్రా-హై నెట్ వర్త్ ఇండివీడ్యువల్స్ ఇండ్లను కొంటారని అంచనా. వచ్చే ఐదేండ్లలో ప్రపంచవ్యాప్తంగా అల్ట్రా-హై నెట్ వర్త్ ఇండివీడ్యువల్స్ 28.1 శాతం పెరుగుతారని అంచనా.

2023లో అంతర్జాతీయంగా 6,26,619 మంది అపర కుబేరులు. 2022తో పోల్చితే 4.2 శాతం వృద్ధి. నాడు 6,01,300లుగా ఉన్నారు. 2028కల్లా 8,02,891 మందికి పెరిగే అవకాశాలు.

2022తో పోల్చితే 2023లో అన్ని దేశాల్లోకెల్లా టర్కీలో అత్యధికంగా 9.7 శాతం పెరిగిన అపర కుబేరులు. తర్వాతి స్థానాల్లో అమెరికా(7.9 % ), భారత్ (6.1%), దక్షిణ కొరియా (5.6 % ), స్విట్జర్లాండ్ (5.2 % ). ప్రధాన అంతర్జాతీయ నివాస సూచీలో గత ఏడాది ముంబైకి 8వ స్థానం. 2022లో 37వ స్థానంలో ఉండటం గమనార్హం. వార్షిక ప్రాతిపదికన లగ్జరీ నివాసాల ధరల పెరుగుదలలో 10 శాతం వృద్ధి కనిపించింది. ఈ క్రమంలోనే టాప్-10 విలాసవంతమైన రెసిడెన్షియల్ మార్కెట్లలో ముంబైకి చోటు లభించింది. లగ్జరీ రెసిడెన్షియల్ మార్కెట్లలో మనీలాకు ప్రథమ స్థానం. తర్వాతి స్థానాల్లో దుబాయ్, బహమాస్, అల్గర్వ్, కేప్‌టౌన్. ఈ జాబితాలో ఢిల్లీకి 37వ స్థానం, బెంగళూరుకు 57వ స్థానం దక్కాయి.

# మళ్ళీ అధికారంలోకి వస్తే ఎలాంటి సంస్కరణలు ఉంటాయో చెప్పిన మంత్రి నిర్మలమ్మ




నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వస్తే సంస్కరణలను ఉంటాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ అండ్ కామర్స్ నిర్వహించిన వికసిత భారత్ 2047 కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అవసరమైన భూమి, రాజధాని, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాలలో ప్రధాన సంస్కరణలు ఉంటాయన్నారు.

ఎవ్వరు ఊహించని విధంగా సంస్కరణలు చూస్తారని అన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే, తదుపరి తరం సంస్కరణలను అమలు చేయడం ప్రాధాన్యతనిస్తుందని, ఉత్పత్తికి అనుబంధంగా ఉన్న అన్ని అంశాల్లో మెరుగుదల ప్రభావం ఉంటుంది అని ఆమె చెప్పారు.

భూ చట్టం, కార్మిక చట్టం, రాజధాని చట్టంలో సంస్కరణలు తీసుకువస్తామని సూచనప్రాయంగా చెప్పారు. అంతేకాకుండా నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో మెరుగుదల చేయనున్నట్లు కూడా పేర్కొన్నారు. దీనికి తోడు గత 10 ఏళ్లుగా సెక్టార్ నిర్దిష్ట సంస్కరణలు, సిస్టమ్ సంస్కరణలు మూడో టర్మ్‌లోనూ కొనసాగుతాయని ఆయన చెప్పారు. ఎన్డీయే కూటమి తన పరిపాలన ఆర్థిక విజయాలను ప్రచారం చేస్తూ ఎన్నికలను ఎదుర్కొంటోంది. 2047లో అభివృద్ధి చెందిన దేశం లేదా అభివృద్ధి చెందిన భారతదేశం ఎజెండాగా ఉంది. గత స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ 2047 లక్ష్యాన్ని ముందుంచారు. ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించినప్పటికీ భారతదేశ జిడిపి మంచి వేగంతో పెరుగుతోంది. ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్తూ, గత 10 ఏళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితమే ఇది అని ప్రభుత్వం అంచనా వేస్తోంది. గత కొన్నేళ్లుగా స్టాక్ మార్కెట్ అనూహ్యంగా పెరిగింది. తయారీ రంగానికి చెందినది. మేక్ ఇన్ ఇండియా ఆశతో చాలా ప్రొడక్షన్స్ జరుగుతున్నాయి. పీఎల్ఐ పథకం కింద, అనేక ప్రాంతాల్లో ఉత్పత్తిని పెంచుతున్నారు. దీని ప్రభావం రాబోయే కొన్నేళ్లలో కనిపిస్తుందని అన్నారు.

# వెళ్తూ వెళ్తూనే కాలి బూడిదైన ఓలా స్కూటర్..

విద్యుత్ శ్రేణి వాహనాలకు మార్కెట్లో డిమాండ్ పెరుగుతోంది. క్రమంగా సంప్రదాయ పెట్రోల్ ఇంజిన్ వాహనాల స్థానంలో ఇవి రిప్లేస్ అవుతున్నాయి. అయితే వీటిల్లో భద్రత విషయం మాత్రమే ఎప్పుడు సందేహాత్మకంగానే ఉంటోంది.

ముఖ్యంగా వేసవిలో వీటితో ప్రయాణం చాలా ప్రమాదకరమే భావన వినియోగదారుల్లో వ్యక్తమవుతున్నాయి. అధిక వేడి కారణంగా అవి బ్యాటరీలు పేలిపోవడం, మంటలు అంటుకోవడం వంటివి గతేడాది చూశాం. గత కొంత కాలంగా అటువుంటి సంఘటనలు ఏమి జరగకపోయినా.. ఇప్పుడు వేసవి సమీపించడంతో ఇటువంటి ఘటనలు మళ్లీ ప్రారంభమవుతున్నాయి. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఈ ఘటన వెలుగుచూసింది. ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీదారు అయిన ఓలా ఎలక్ట్రిక్ కు చెందిన స్కూటర్ కదులుతుండగానే బ్యాటరీ నుంచి మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైపోయింది. స్కూటర్ డ్రైవర్ మాత్రం దానిని గమనించి పక్కకు జరగడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. దీనికి సంబంధించిన ఓ వీడియో ఆ బాధితుడు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది కాస్త ఫుల్ వైరల్ అయిపోయింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. మధ్యప్రదేశ్, జబల్‌పూర్‌లోని తిల్వారా ఘాట్ నారాయణపూర్‌లో నివసిస్తున్న అబ్దుల్ రెహమాన్ అనే యువకుడు బేకరీలో పనిచేస్తుంటాడు. అతను పని నుంచి ఇంటికి తిరిగి వస్తున్నాడు. తనకున్న ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ పై వస్తున్నాడు. రోడ్డు మధ్యలోకి రాగనే వెనుక వస్తున్న మరో ద్విచక్రవాహనదారుడు మీ బండి నుంచి భారీగా పొగలు వస్తున్నాయని చెప్పడంతో స్కూటర్ ను పక్కకు ఆపి చూశాడు. దాని ప్యానెల్, సీటు కింద నుండి మంటలు వ్యాపించాయి. సీటు కింద మంటలు చెలరేగడంతో డ్రైవర్ వెంటనే వాహనం నుంచి దూకేశాడు. దీంతో వాహనం కూడా కిందపడిపోగా, పరుగున వెళ్లి వాహనాన్ని స్టాండ్‌పై పెట్టాడు. అయితే కొద్దిసేపటికే వాహనం పూర్తిగా దగ్ధమైంది.

నాలుగు నెలల కిందటే కొనుగోలు.. కేవలం 4 నెలల క్రితమే ఈ కారును రూ.1 లక్షా 76 వేలకు కొన్నానని, అయితే మంటలు ఎలా చెలరేగాయో అర్థం కావడం లేదని ఆ యువకుడు చెబుతున్నాడు. ఈ ప్రమాదంలో డ్రైవర్ ప్రాణాపాయం తప్పితే రూ.2 లక్షలకు పైగా విలువైన వాహనం కాలి బూడిదైంది.

# ఒక్క నిమిషం ఆలస్యం.. ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

తెలంగాణ విద్యాశాఖ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన ఓ విద్యార్థి ప్రాణం తీసింది. ఇంటర్మీడియట్ పరీక్షలు (బుధవారం) మొదలైన విషయం తెలిసిందే. విద్యాశాఖ తీసుకున్నఈ నిర్ణయం వల్ల ఓ యువకుడి ప్రాణం పోయింది. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని మాంగూర్ల గ్రామానికి చెందిన టేకం శివకుమార్ అనే యువకుడు ఇవాళ సాత్నాల ప్రాజెక్ట్ డ్యామ్ లో దూకి సూసైడ్ చేసుకున్నాడు. పరీక్ష రాయలేకపోయాననే మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. ఆత్మహత్యకు ముందు శివకుమార్ తండ్రికి సూసైడ్ నోట్ రాశాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనకు



సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బాబు సూపర్ సిక్స్ పేరుతో గిఫ్ట్ బాక్స్.. ఏంటి రంగయ్య ఇదీ?

డైనమిక్ బ్యూరో: ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రధాన పార్టీల నేతలు విస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. వారి పార్టీలపై ప్రచారం చేసుకోవడమే కాకుండా పక్క పార్టీలపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయి.

గత వారంలో ఇరు పార్టీలు కండోమ్ వార్ చేసుకోగా.. ఇప్పుడు చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో గిఫ్ట్ బాక్స్ అంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. టీడీపీ నేతలు బూత్ కమిటీ మెంబర్లతో సూపర్ సిక్స్ పేరుతో గిఫ్ట్ బాక్స్ లు పంచుతున్నారని, ఆ బాక్స్ లో లిక్కర్ బాటిల్ తో పాటు సిగరెట్లు, చిప్స్, కండోమ్ పాకెట్ ఇంకా డబ్బులతో ఉన్న మనీ కవర్ ఉందని, వీటన్నిటిపై చంద్రబాబు, లోకేశ్ ఫోటో పెట్టారని వీడియో తీసి, పోస్టు చేశారు.

ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాద్యమాల్లో చక్కర్లు కొడుతోంది. దీంతో ఈ వీడియో జగన్ పేటీఎం బ్యాచ్ చేశారని, అలాంటివి పంచేవాళ్లు ఫోటో వేసుకుంటారా అని అంటున్నారు. ఇక ఈ వీడియో



స్టార్టింగ్ లో రంగయ్య అనే పేరు చెబుతూ.. గిఫ్ట్ బాక్స్ ఓపెన్ చేయగా, ఆ పేరుకి వీడియోలో ఉన్న మనిషికి సంబంధం లేకుండా ఉందని, ఇలాంటి చిల్లర పనులు పేటీఎం బ్యాచ్ మాత్రమే చేస్తుందని ట్విట్టర్ వేదికగా రీట్వీట్లు చేస్తూ కామెంట్లు పెడుతున్నారు.

# సోలార్ ప్యానెల్‌ను ఇన్‌స్టాల్ చేసే ముందు ఈ 5 ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి

దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో రూఫ్‌టాప్ పథకం ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనను ప్రారంభించారు.

ఇంతకుముందు తక్కువ ఖర్చుతో 300 యూనిట్లతో ప్రధానమంత్రి సర్వోదయ యోజన ప్రారంభమైంది. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం వ్యయంలో 60 శాతం వరకు సబ్సిడీని అందజేస్తుంది. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన 1 కోటి ఇళ్లకు ఉచిత సోలార్ ఏర్పాటును ప్రారంభించింది. ఈ ప్లాన్ అందరికీ కాదు.

ఈ పథకం ప్రయోజనాలను పొందేందుకు ఐదు పాయింట్లను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన లబ్ధిదారులకు మాత్రమే 300 యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుంది. ఇతర పథకాల మాదిరిగానే ఈ పథకానికి సబ్సిడీ లభిస్తుంది. బడ్జెట్‌లో విద్యుత్ ఉత్పత్తి, ఖర్చును తెలియజేస్తుంది.

మీరు https://pmsuryaghar.org.in వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం కింద లబ్ధిదారులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుంది.

PSU లు NTPC, NHPC, PFC, పవర్ గ్రిడ్, NIPCO, SGVN, THDC, గ్రిడ్ ఇండియా ఈ పథకాన్ని పర్యవేక్షిస్తాయి.

మీరు రూఫ్‌పై 2kw సోలార్ రూఫ్‌టాప్‌ను ఇన్‌స్టాల్ చేయాలనుకుంటే, ఖర్చు రూ. 47000 అవుతుందని అంచనా. ఈ ఖర్చుపై కేంద్ర ప్రభుత్వం మీకు 18000 రూపాయల సబ్సిడీని ఇస్తుంది. దేశంలోని చాలా రాష్ట్రాలు కూడా కేంద్రం ఇచ్చే రాయితీని ఇస్తామని ప్రకటించాయి. తద్వారా రూ.36000 సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన సొమ్ము పెట్టుకోవాల్సి ఉంటుంది. లేదా బ్యాంకు నుంచి రుణం



పొందవచ్చు. విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకారం.. 130 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ రోజుకు 4.32 కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. వార్షిక ప్రాతిపదికన లెక్కగడితే, ప్రతి సంవత్సరం దాదాపు 1576.8 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల రోజుకు రూ.13, ఏటా రూ.

5000 ఆదా అవుతుంది.

మీరు పైకప్పుపై 4kw ను ఇన్‌స్టాల్ చేయాలనుకుంటే మీకు 200 చదరపు అడుగుల స్థలం అవసరం. రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు 86000 రూపాయలు ఖర్చు చేస్తారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.36000 సబ్సిడీ ఇస్తుంది. జేబులోంచి రూ.50000 చెల్లించాలి.

మీరు రాష్ట్ర ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందవచ్చు. తద్వారా ప్రతిరోజూ 8.64 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. 9460 సంవత్సరానికి ఆదా అవుతుంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పేద, మధ్యతరగతి కుటుంబాలకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుంది.

# 'నువ్వు కావాలయ్యా' సాంగ్‌కు ఏనుగు స్టెప్పులు..

సినిమా: సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా ఇటీవల వచ్చిన సినిమా 'జైలర్'. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా..

బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు రాబట్టింది. అయితే.. ఈ చిత్రంలో మిల్క్ బ్యూటీ తమన్నా 'నువ్వు కావాలయ్యా' అనే స్పెషల్ సాంగ్‌లో మెరిసిన విషయం తెలిసిందే. ఆ సాంగ్‌లో తమన్న స్టెప్పులకు ఫిదా కానీ వారు ఉండరూ. దీంతో ఇప్పటికీ ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోనే ఉంది. అంతే కాకుండా.. సెలబ్రెటీలు సైతం ఈ సాంగ్‌కు స్టెప్పులు వేసి వైరల్ అయిన సంగతి తెలిసిందే. కానీ తాజాగా ఇదే పాటకు ఏనుగు కూడా స్టెప్పులు వేసి అదరహో అనిపించింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. నెటిజన్లు ఆశ్చర్చపోతున్నారు.

వీడియోలో ఉన్నదాని ప్రకారం.. "నువ్వు కావాలయ్యా' అనే సాంగ్‌కు ఏనుగు సేమ్ టూ సేమ్ తమన్నా వేసిన స్టెప్పులే వేసింది'. అయితే.. ఇక్కడ విశేషం ఏంటంటే.. ఇది నిజమైన ఏనుగు కాదని తెలుస్తోంది.




ఏనుగు బొమ్మని ధరించిన ఇద్దరు వ్యక్తులు అలా డాన్స్ వేశారు. అయితే ఆ బొమ్మ ఏనుగు చూడడానికి నిజమైన ఏనుగులాగే ఉంది. అంతలా బొమ్మని రెడీ చేశారు. అంతేకాదు, లోపల ఉండి డాన్స్ వేసిన వ్యక్తులు కూడా ఏనుగుకి తగ్గట్లు డాన్స్ వేసి వావ్ అనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టిం చక్కర్లు కొడుతోంది.

# డబ్ల్యుడబ్ల్యుఈ సూపర్‌స్టార్ కన్నుమూత

వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్మెంట్ సూపర్‌స్టార్ మైకేల్ జోన్స్ కన్నుమూశాడు. డబ్ల్యుడబ్ల్యుఈ ప్రపంచంలో వర్జిల్‌గా ప్రసిద్ధి పొందిన అతడు 61 ఏళ్ల వయసులో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచాడు.

ఈ విషయాన్ని మైకేల్ జోన్స్ స్నేహితుడు, ప్రొ- రెజ్లింగ్ రిఫరీ మార్క్ చార్ల్స్ III సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. "మనందరం ఎంతగానో ప్రేమించే మైకేల్ జోన్స్.. వర్జిల్, విన్సెంట్, సౌల్ ట్రెయిన్‌గా సుపరిచితుడైన మన స్నేహితుడు ఇక లేరనే విషాద వార్తను బాధాతప్త హృదయంతో మీతో పంచుకుంటున్నా.

వర్జిల్ ప్రశాంతంగా ఆస్పత్రిలోనే కన్నుమూశాడు. అతడి ఆత్మకు శాంతి చేకూరాలి" అని మార్క్ చార్ల్స్ సంతాపం వ్యక్తం చేశాడు. డబ్ల్యుడబ్ల్యుఈ కూడా మైకేల్ జోన్స్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ అతడి కుటుంబం, అభిమానులకు సానుభూతి ప్రకటించింది.



కాగా 1962లో అమెరికాలోని పెన్సిల్వేనియాలో జన్మించిన మైక్ జోన్స్ 1980వ దశకంలో సౌల్ ట్రైన్ జోన్స్ పేరిట ప్రొఫెషనల్ రెజ్లర్‌గా మారాడు. 1986లో డబ్ల్యుడబ్ల్యుఈలో లూయిస్ బ్రౌన్‌గా అడుగుపెట్టి.. ఆ తర్వాత వర్జిల్‌గా కొనసాగాడు.

ఈ క్రమంలో 1994లో డబ్ల్యుడబ్ల్యుఈ నుంచి బయటకు వచ్చిన జోన్స్ రెండేళ్లపాటు ఆ తర్వాత ఇండిపెండెంట్ సర్క్యూట్‌లో పలు పోటీల్లో పాల్గొన్నాడు. ఇక తరచూ అనారోగ్యం బారిన పడటం మూలాన వైద్య పరీక్షలు చేయించుకోగా తనకు కొలన్ క్యాన్సర్(పెద్ద పేగు క్యాన్సర్) ఉన్నట్లు తేలిందని మైక్ జోన్స్ 2022లో ప్రకటించాడు.

అదే విధంగా డిమోన్షియా(మతిమరుపు)తో బాధపడుతున్నట్లు తెలిపాడు. కాగా గతంలో రెండుసార్లు అతడికి మైల్డ్ స్ట్రోక్ కూడా వచ్చినట్లు సమాచారం.

# కర్మఫలం అంటే ఇదేనేమో! రోడ్డు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ నిమిషాల్లోనే మృతి!

మనం చేసే పాప, పుణ్యాలకు కర్మఫలాలను అనుభవించక తప్పదని పెద్దలు చెబుతుంటారు. అలాంటి సంఘటనే సంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసింది.

నిన్న తెల్లవారుజామున అందోల్ మండలం మాసాన్ పల్లి వద్ద రోడ్డుపై ఆగిఉన్న కారును అతివేగంగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు మృతిచెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ముగ్గురు యువకుల ప్రాణాలను బలి తీసుకున్న డ్రైవర్ కనీసం లారీని ఆపి వారికీ ఏమైందని చూడకుండా తాను ఎక్కడ దొరికి పోతానోననే భయంతో అతి వేగంగా వాహనం నడుపుకుంటూ వెళ్లాడు. ఆ ప్రమాద సంఘటన స్థలం నుంచి సుమారు 25 కి. మీ దూరం ప్రయాణించక ముందే ఆ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. ఈ ఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం కాయిదంపల్లి శివారులోని మూలమలుపు వద్ద ట్యాంకర్ బోల్తా పడింది. దీంతో డ్రైవర్ కర్నె రామ్ (23) అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మాసాన్ పల్లి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ మృతి చెందిన విషయం తెలిసిన స్థానికులు, గ్రామస్థులు అందరూ కూడా అతడు చేసిన పనికి కర్మఫలం అనుభవించాడని చెప్పుకుంటున్నారు.

ముగ్గురు స్నేహితులు ఒకేసారి

మాసాన్ పల్లి ప్రమాదంలో జోగిపేటకు చెందిన ముగ్గురు యువకులు వాజిద్, హాజీ, ముఖ్రం చనిపోవడంతో ఆయా కుటుంబాలు ఆధారాన్ని కోల్పోయాయి. జోగిపేటకు చెందిన వాజిద్ తల్లిదండ్రులకు ఇద్దరు కుమార్తెలు, ఇతడు ఒక్కడే కుమారుడు. కాగా అతడికి సంవత్సరం కిందటే వివాహ జరగగా ప్రస్తుతం అతని భార్య గర్భవతి. పదేళ్లుగా



జోగిపేటలో బైక్ మెకానిక్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దీంతో వాజీద్ మృతి చెందడంతో అతని కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. హాజీ ఏసీ మెకానిక్ గా పనిచేస్తుండగా, ముఖ్రం చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురు స్నేహితులు ఒకేసారి రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో జోగిపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

పటాన్ చెరు అవుటర్ రింగ్ రోడ్ పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అదుపుతప్పి కారు బోల్తా పడడంతో ఒకరు మృతి చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా రామేశ్వరం బండ గ్రామ సమీపంలో అవుటర్ రింగ్ రోడ్డుపై బుధవారం జరిగింది. బ్రీజా కారు మేడ్చల్ వైపు నుంచి పటాన్ చెరు వస్తుండగా అదుపుతప్పి డివైడర్ దాటి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని పఠాన్ చేరు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పఠాన్ చెరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొన్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# జీడి వ్యాపారులకు టోకరా

**- రూ.2.5 కోట్ల పిక్కలు ఇవ్వకుండా ముఖం చాటేసిన బ్రోకర్లు**

**- వారికి సహకరిస్తున్న వైసీపీ ప్రముఖుడు**

**- లబోదిబోమంటున్న బాధితులు**

(పలాస): ఓ గ్లోబల్ సంస్థకు చెందిన బ్రోకర్ చేతిలో పలాస జీడి వ్యాపారులు చిక్కుకున్నారు.

ఇండెంట్ ప్రకారం రూ.2.50కోట్ల విలువైన జీడిపిక్కలు ఇవ్వకుండా బ్రోకర్లు మొహం చాటేయడంతో లబోదిబోమంటున్నారు. బ్రోకర్లకు స్థానిక వైసీపీ ప్రముఖుడు ఒకరు సహకరించడంతో.. వ్యాపారులు ఆందోళన చేపట్టారు. ఈ వ్యవహారం మంత్రి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో అయోమయం చెందుతున్నారు. ఆ డబ్బులు ఎలా రాబట్టుకోవాలో తెలియక తర్జనభర్జన పడుతున్నారు. వివరాల్లోకి వెళితే..శ్రీకాకుళం నుంచి చక్రం తిప్పే ఓ గ్లోబల్ సంస్థ బ్రోకర్లు.. తాము అంతర్జాతీయ మార్కెట్ చేస్తామని, తక్కువ ధరకే జీడి పిక్కలు విదేశాల నుంచి తీసుకువచ్చి ఇస్తామని, తమకు సహకరించాల్సిందిగా అభ్యర్థించారు. దీంతో పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు చెందిన మొత్తం 15మంది వ్యాపారులు 18వేల(1500 టన్నులు) జీడి పిక్కల బస్తాలకు ఇండెంట్ పెట్టారు. వారికి ముందస్తుగా రూ.కోట్లు కట్టబెట్టారు. ఒప్పందం ప్రకారం వ్యాపారులకు 8వేల (483 టన్నులు) బస్తాలు బెనిన్ దేశం నుంచి రప్పించి అందించారు. అందులో కొన్ని బస్తాల్లో పిక్కలు నాణ్యత లేకపోవడంతో.. డబ్బులు తగ్గించి ఇచ్చేందుకు వ్యాపారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. విదేశీ పిక్కలను తీసుకువచ్చే స్వదేశీ బ్రోకర్‌కు పలాసలో ఉన్న ఓ జీడి ప్రముఖుడు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ ఈ తతంగాన్ని నడిపించారు. కాగా, మిగిలిన 10వేల బస్తాల జీడి పిక్కలు వ్యాపారులకు అందజేయకుండా తిప్పుతుండడంతో వ్యాపారులు ఆ బ్రోకర్లను నిలదీశారు. ఫలితం లేకపోవడంతో సమస్య పరిష్కారమయ్యే వరకూ ఆ బ్రోకర్లు నిర్వహిస్తున్న సంస్థ ద్వారా జీడి పిక్కలు ఇతరులు ఎవరూ కొనుగోలు చేయవద్దని, ఈ పిక్కలు కూడా



అన్‌లోడింగ్ చేయకూడదని వ్యాపారులు, కార్మిక సంఘాలు అంగీకారానికి వచ్చాయి. ఇదిలా ఉండగా ఆ సంస్థకు వారం రోజుల కిందట లారీలలో జీడి పిక్కలు దిగుమతి కోసం వచ్చాయి. కార్మికులు ఎవరూ వెళ్లకపోగా వైసీపీ ప్రముఖుడు ఒకరు ఇందులో జోక్యం చేసుకొని తన మందీమార్బలంతో లారీల్లో ఉన్న సరుకును గోదాముల్లో దింపడంతో వ్యాపారులు ఆందోళనకు దిగారు. నిర్వాహకులను నిలదీశారు. తమ సమస్య పరిష్కారం కావాలని, వ్యాపారులకు రావాల్సిన రూ.2.50 కోట్ల నగదు ఇవ్వాలని, లేదంటే నాణ్యమైన జీడి పిక్కలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో వైసీపీ ప్రముఖుడు, వ్యాపారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సమస్య మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దృష్టికి వ్యాపారులు తీసుకెళ్లారు. ఇరువురూ ఒకే పార్టీకి చెందినవారు కావడంతో ఆయన మౌనం దాల్చారు. చివరకు పొరుగు మండలంలో ఉన్న ఓ ప్రముఖ వ్యక్తి వద్దకు పంచాయితీ చేరింది. వారం రోజులుగా ఇది నడుస్తోంది. ఈ వ్యవహారంలో బ్రోకర్ల కారణంగా తాము నష్టపోయామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బ్రోకర్ల చేతిలో వందలాది మంది జీడి వ్యాపారులు రోడ్డున పడ్డారు. జీడి పప్పు కొనుగోలు చేయాలన్నా, అమ్మాలన్నా అంతా బ్రోకర్లపై ఆధారపడాల్సి వస్తుండడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే క్యాజూ బోర్డు ఏర్పాటు చేసి వ్యాపారులు, రైతుల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

# వార్ వన్ సైడ్.. పాకిస్థాన్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్!

జెనీవా: దాయాది దేశం పాకిస్థాన్‌కు మరోసారి భారత్ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. అంతర్జాతీయ వేదికపై భారత్‌ను దోషిగా నిలబెట్టాలనే పాక్ ప్లాన్‌ను భారత్ చాకచక్యంగా తిప్పి కొట్టింది. దీంతో, పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. జమ్మూకశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు భారత్ గట్టిగా బుద్ధిచెప్పింది. భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు లేదని గట్టిగా వార్నింగ్ ఇచ్చింది.

కాగా, జెనీవా వేదికగా ఐరాస మానవ హక్కుల మండలి 55వ సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్మూకశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్, తుర్కియే లేవనెత్తాయి. భారత్‌లో మానవ హక్కుల అణచివేత జరుగుతోందని నోరుపారేసుకున్నాయి. దీంతో, వారి ఆరోపణలకు భారత్ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. 'రైట్ టు రిప్లై' అవకాశం కింద ఈ మండలికి భారత కార్యదర్శి అనుపమ సింగ్.. పాకిస్థాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..'ఉగ్ర దాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయి. భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు వారికి లేదు. భారత్‌పై అసత్య ఆరోపణలు చేయడానికి అంతర్జాతీయ వేదికను పాకిస్థాన్ ఉపయోగించుకోవడం దురదృష్టకరం. ఆ దేశం తమ ప్రసంగంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. వారికి మేం చెప్పేది ఒక్కటే.. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ మా దేశ అంతర్భాగాలే. మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ఆ దేశానికి ఎలాంటి హక్కు లేదు అంటూ హెచ్చరించారు. ఇదే సమయంలో తుర్కియేపైనా భారత్ అసంతృప్తి




వ్యక్తం చేసింది. పాక్‌కు మద్దతిస్తూ తుర్కియే కూడా మా దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం విచారకరం. భవిష్యత్తులో మరోసారి ఇలా జరగకుండా.. అనుచిత వ్యాఖ్యలు చేయడం జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిస్తున్నా'మని అన్నారు.

ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌లో ఎన్నో దారుణ ఘటనలు చోటుచేసుకున్నాయి.

మైనార్టీలకు దారుణంగా కాల్చివేశారు. వందలమంది ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారు మానవహక్కుల గురించి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. వారు ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వారి రక్తంతో పాక్ తడిసిపోయింది. అప్పుల ఊబిలో కూరుకుపోయింది. సొంత ప్రజల కష్టాలు తీర్చలేక ఆ ప్రభుత్వం విఫలమైంది. అలాంటి దేశం చేసే అసత్య ఆరోపణలపై మేం దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు అంటూ కౌంటరిచ్చారు.

# ప్రభాస్ 'స్పిరిట్' హారర్ కాదు.. స్టోరీ లైన్ చెప్పేసిన సందీప్ రెడ్డి వంగా





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, యానిమల్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే.
సుమారు రూ. 200 కోట్ల బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా స్టోరీ లైన్‌కు సంబంధించి వార్ & హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తాజాగా ఈ వార్తలకు చెక్ పెట్టాడు సందీప్‌రెడ్డి వంగా. బాలీవుడ్ సినిమా 'దుకాణ్' టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న సందీప్‌రెడ్డి 'స్పిరిట్' పై వస్తున్న వార్తలపై స్పందించాడు. నేను ప్రస్తుతం ప్రభాస్‌తో చేయబోయే 'స్పిరిట్'ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాను. అయితే సోషల్ మీడియాలో వస్తున్నట్లు 'స్పిరిట్' హారర్ లేదా వార్ స్టోరీ కాదు. ఇది ఒక నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ కథ. ఇక ఈ సినిమా కంప్లీట్ అయిన అనంతరం రణ్‌బీర్ కపూర్‌తో 'యానిమల్ పార్క్' చేస్తా. ప్రస్తుతానికి ఈ అప్‌డేట్ మాత్రమే ఇవ్వగలను అంటూ సందీప్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ పోలీస్ డ్రామాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించనుండగా.. ఎనిమిది భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

# తెలుగులోకి వచ్చేస్తున్న మలయాళీ బ్లాక్ బస్టర్ 'ప్రేమలు'




మలయాళంలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న తాజా చిత్రం 'ప్రేమలు . రూ.11 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 09న విడుదలై కేవలం 15 రోజుల్లోనే రూ.67కోట్ల వసూళ్లను సాధించింది.
లవ్ కామెడీ డ్రామాగా తెలంగాణ , హైదరాబాద్‌బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ప్రస్తుత యూత్‌ను తెగ ఆకట్టుకుంటుంది. ఇక మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన ఈ సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వచ్చేసింది.
ఈ సినిమాను తెలుగులో నేరుగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. ప్రముఖ టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్.ఎస్ కార్తికేయ ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రకటన కూడా విడుదల చేశాడు. బాహుబలి థీమ్ లో ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక తెలుగు వెర్షన్‌కు సంబంధించి త్వరలోనే విడుదల తేదీ ప్రకటించనున్నట్లు కార్తికేయ వెల్లడించాడు.
ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా హైదరాబాద్‌లోనే జరుపుకోవడం విశేషం. కేరళ నుంచి తెలంగాణకు జాబ్ చేయడానికి వచ్చిన మలయాళీలు ఇక్కడ ఎలా ఉన్నారు అనే చిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా వచ్చింది. ముఖ్యంగా సినిమాలో వచ్చిన చార్మినార్, ట్యాంక్‌బండ్, తెలంగాణ సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం సీన్స్ అయితే మూవీకే హైలెట్ అని చెబుతున్నారు. మనం రోజు తిరిగే హైదరాబాద్ ఇంత అందంగా ఉంటుందా అనేంతలా క్యాప్చర్ చేసి హైదరాబాదీలకు ఒక లవ్ స్టోరీ ఇచ్చాడు అని దర్శకుడికి కామెంట్లు చేస్తున్నారు.

# వెబ్‌సిరీస్‌గా నవభారత రూపశిల్పి పీవీ నరసింహారావు జీవిత చరిత్ర



భారత మాజీ ప్రధాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక సంస్కరణలతో నవభారత రూపశిల్పిగా వినుతికెక్కిన పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన జీవిత చరిత్ర వెబ్‌సిరీస్‌గా రానుంది. ఆహా స్టూడియో, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు పీవీ నరసింహారావు బయోపిక్ 'హాఫ్ లయన్'ను తెరకెక్కిస్తున్నట్లు గతంలోనే ప్రకటించాయి. ఇటీవల పీవీకి భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై మరింత కసరత్తులు చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రముఖ రచయిత వినయ్ సీతాపతి రచించిన 'హాఫ్ లయన్' పుస్తకం ఆధారంగా, సీనియర్ దర్శకుడు ప్రకాష్ ఝా ఈ సిరీస్‌ను రూపొందించబోతున్నారు. ఈ పాన్ ఇండియా సిరీస్ ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని, హిందీ..తెలుగు భాషల్లో విడుదల చేయబోతున్నామని, పీవీ నరసింహారావు జీవనయానాన్ని ఈ సిరీస్‌లో కళ్లకు కట్టినట్లుగా చూపించబోతున్నామని దర్శకుడు తెలిపారు. ఈ సిరీస్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించబోతున్నారు.

# ఎన్.శంకర్ నిర్మాణంలో చారిత్రక వెబ్‌సిరీస్‌లు




సినిమాలకు సామాజిక ప్రయోజనంతో పాటు ప్రజాహితం పరమార్థంగా ఉండాలని విశ్వసించే దర్శకుల్లో ఎన్.శంకర్ ఒకరు. వాణిజ్య అంశాలు కలబోసిన స్ఫూర్తివంతమైన కథాంశాలతో తెలుగు చిత్రసీమపై తనదైన ముద్రను వేశారాయన. తాజాగా ఆయన చారిత్రక ఘటనలతో మూడు వెబ్‌సిరీస్‌లను తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో పతాకంపై ఆయన నిర్మాతగా, దర్శకత్వ పర్యవేక్షణలో ఈ సిరీస్‌లు రూపొందనున్నాయి. ఈ సిరీస్‌లకు సంబంధించిన వివరాలను ఎన్.శంకర్ తెలియజేస్తూ 'తెలంగాణ సాయుధ పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్ర సాకారం వరకు చోటుచేసుకున్న చారిత్రక ఘటనలు, జరిగిన ప్రజా ఉద్యమాల నేపథ్యంలో తొలి సిరీస్‌ను తెరకెక్కిస్తాం. అక్టోబర్‌లో షూటింగ్‌ను మొదలుపెడతాం. ఇక రెండవ సిరీస్‌లో సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జీవితంలో జరిగిన సంఘటనలు, అణగారిన ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని చూపించబోతున్నాం. భారత రాజ్యాంగ శిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత సంఘర్షణ, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి ఆయన చేసిన కృషిని దృశ్యమానం చేస్తూ మూడో వెబ్‌సిరీస్‌ను రూపొందించబోతున్నాం' అని తెలిపారు. అయితే మహాత్మ జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ వెబ్‌సిరీస్‌లు బయోగ్రఫీలు కాదని, లక్ష్య సాధనలో వారి స్ఫూర్తిదాయక పోరాటాన్ని ఆవిష్కరిస్తాయని, ఈ మూడు వెబ్‌సిరీస్‌లను తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కిస్తామని ఎన్.శంకర్ తెలిపారు.

# రియల్ హీరోస్ కథ.. ఆపరేషన్ వాలెంటైన్



వరుణ్‌తేజ్ కథానాయకుడిగా శక్తిప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వంలో రూపొందిన 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రం మార్చి 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు సిద్ధు ముద్దా, నందకుమార్ అబ్బినేని బుధవారం పాత్రికేయులతో ముచ్చటిస్తూ "ఫైటర్' తర్వాత ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కిన చిత్రమిది. దర్శకుడు శక్తిప్రతాప్‌కు వీఎఫ్ఎక్స్ నేపథ్యం ఉ ంది. దాంతో సినిమాను అద్భుతంగా తీశాడు. గ్వాలియర్ ఎయిర్‌బేస్‌లో ప్రత్యేక అనుమతులు తీసుకొని ఈ సినిమా షూటింగ్ చేశాం. అందుకే ఎయిర్‌బేస్ విజువల్స్ చాలా నేచురల్‌గా, గ్రాండ్‌నెస్‌తో కనిపిస్తాయి' అన్నారు. ఎయిర్‌ఫోర్స్ అధికారులు ఈ సినిమా చూసిన తర్వాత ఎంతగానో ప్రశంసించారని, ఏం చెప్పారో అదే తీశారని మెచ్చుకున్నారని వారు తెలిపారు. 'రియల్ ఎయిర్‌బేస్‌లో షూట్ చేయడం ఓ డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్. దేశరక్షణలో సైనికుల త్యాగాలను, ధైర్యసాహసాలను స్మరించుకుంటూ..వారి పోరాటాన్ని ప్రేక్షకులకు చూపించాలనే లక్ష్యంతో ఈ సినిమా తీశాం.

# తల్లి కాబోతున్న దీపికా పదుకొణె.. సెప్టెంబర్‌లో డెలివరీ



దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్‌లు అభిమానులకు గుడ్ న్యూస్. ఈ బాలీవుడ్ స్టార్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారు. దీపిక పదుకొనే త్వరలో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతుంది. ఈ విషయాన్ని దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్‌లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. సెప్టెంబర్ లో డెలివరీ కాబోతున్నట్టు వారు వెల్లడించారు. ఇక ఈ పోస్ట్ పై పలువురు సెలెబ్రిటీలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సోనాక్షి సిన్హా, వరుణ్ ధావన్, శ్రేయా ఘోషాల్, ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, కృతి సనన్, రకుల్ ప్రీత్, మాధురి దీక్షిత్, మీరా కపూర్ తదితరులు కంగ్రాట్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.
తొలిసారి సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన 'రామ్ లీలా(2013) సినిమాలో దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్‌లు కలిసి నటించారు. ఇక ఈ సినిమా టైమ్‌లోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఈ సినిమా అనంతరం బాజీరావు మస్తానీ, పద్మావత్ వంటి చిత్రాల్లో కలిసి నటించగా.. ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇక రామ్ లీలా సినిమాతో మొదలైన స్నేహం, ప్రేమ చివరకు ఏడు అడుగుల బంధంగా మారింది. 2018 నవంబర్ 14న ఇటలీలో వీరి పెళ్లి ఘనంగా జరిగింది. ఇక 6 ఏండ్ల తర్వాత ఈ గుడ్ న్యూస్‌ను అభిమానులతో పంచుకున్నారు.

# సింగర్ చిన్మయిపై గచ్చిబౌలి పీఎస్‌లో కేసు.. ఎందుకంటే?




స్టార్ సింగర్ చిన్మయి శ్రీపాదపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. భారత దేశం గురించి తప్పుగా మాట్లాడినందుకుగాను ఆమెపై హెచ్‌సీయూ విద్యార్థి కుమార్ సాగర్ ఫిర్యాదు చేశారు.
సీనియర్ నటి అన్నపూర్ణమ్మ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'అర్ధరాత్రి స్వతంత్రం అనగానే ఆరోజుల్లో ఆడవాళ్లు బయటకు వచ్చేవాళ్లా?, ఆడదానికి ఎందుకు స్వాతంత్ర్యం కావాలి? రాత్రి 12 గంటల తర్వాత ఏం పని అంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఎక్స్‌పోజింగ్ ఎక్కువైపోయింది. ఎవరూ మనల్ని ఏమీ అనొద్దని అనుకున్నా.. అందరూ ఏదో ఒకటి అనేట్లుగానే రెడీ అవుతున్నాం. ఎప్పుడూ ఎదుటివాళ్లది తప్పు అనకూడదు. మనవైపు కూడా కొంచెం ఉంటుంది' అని వ్యాఖ్యానించారు. దీంతో అన్నపూర్ణమ్మపై చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఫైర్ అయిన విషయం తెలిసిందే. అయితే భారత దేశంలో పుట్టడం నా కర్మ, ఇదో స్టుపిడ్ కంట్రీ అన్నారని కుమార్ సాగర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధ్యత కలిగిన పౌరురాలిగా దేశాన్ని తక్కువ చేసి మాట్లాడటం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఆమెపై తగిన చర్యలు తీసుకోవాలని అందులో కోరారు.

# పాన్ ఇండియా స్థాయిలో.. అద్భుత దృశ్యకావ్యంగా 'కన్నప్ప'



శ్రీకాళహస్తి స్థల పురాణం ఆధారంగా విష్ణు మంచు రూపొందిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఆయన టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు.
ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇదివరకే న్యూజిలాండ్‌లోని సుందరమైన లొకేషన్లలో 90 రోజుల పాటు తొలి షెడ్యూల్ చిత్రీకరణ జరిగింది. తాజాగా చిత్ర బృందం రెండో షెడ్యూల్‌ను మొదలుపెట్టింది.
ఈ సందర్భంగా మంచు విష్ణు సోషల్‌మీడియాలో ఓ వీడియోను షేర్ చేశారు. 'న్యూజిలాండ్, థాయ్‌లాండ్, భారత్‌కు చెందిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తున్నారు. ఈ రెండో షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం పాల్గొనగా కీలక ఘట్టాలను తెరకెక్కిస్తాం. ఓ అద్భుత దృశ్యకావ్యంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం' అని మంచు విష్ణు పేర్కొన్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా తెరకెక్కుతున్నది.

# రాజుగారి అమ్మాయి ప్రేమాయణం



రవితేజ నున్నా, నేహ జురెల్ జంటగా నటిస్తున్న చిత్రం 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి'. సత్యరాజ్ దర్శకుడు. ముత్యాల రామదాసు, నున్నా కుమారి నిర్మించారు.
బుధవారం ట్రైలర్‌ను ఆవిష్కరించారు. గ్రామీణ నేపథ్యంలో లవ్, కామెడీ, సస్పెన్స్ నేపథ్యంలో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. కథానాయిక హత్య నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ఉత్కంఠగా అనిపించాయి. రాజుగారి అమ్మాయి ఎలా చనిపోయిందనే అంశం సస్పెన్స్‌ను మిగిల్చింది.
దర్శకుడు మాట్లాడుతూ 'అందమైన గోదావరి పల్లెల నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమిది. కథలోని క్రైమ్ ఎలిమెంట్ ఆసక్తినిరేకెత్తిస్తుంది' అన్నారు. అన్ని కమర్షియల్ అంశాలతో ప్రేక్షకులు మెచ్చేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దామని, మార్చి 9న విడుదల చేస్తున్నామని నిర్మాతలు పేర్కొన్నారు. నాగినీడు, ప్రమోదిని, జబర్దస్త్ బాబీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మురళీకృష్ణవర్మ, సంగీతం: రోషన్ సాలూరి, దర్శకత్వం: సత్యరాజ్.

# మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లతో వస్తున్న 'జై భోలో తెలంగాణ' దర్శకుడు

టాలీవుడ్ దర్శకుడు ఎన్. శంకర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'ఎన్‌కౌంటర్, 'శ్రీరాములయ్య', 'జయం మనదేరా', 'ఆయుధం', 'భద్రాచలం', జై భోలో తెలంగాణ' వంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించి మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు.
అయితే చాలా రోజుల తర్వాత ఎన్.శంకర్ వెబ్ సిరీస్‌లతో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో' బ్యానర్‌లో ఆయన నిర్మాతగా, దర్శకత్వ పర్యవేక్షణలో చారిత్రాత్మక కథాంశాలతో రూపొందనున్న మూడు వెబ్‌సిరీస్‌ల విశేషాలు గురించి ఎన్.శంకర్ తెలియజేశారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. తెలంగాణ సాయిధ పోరాటంపై మొదటి వెబ్ సిరీస్ తెలంగాణ సాయిధ పోరాటంలో ప్రజలే సైనికులుగా యుద్ధం చేయాల్సి వచ్చిన పరిస్థితులు, భూస్వామ్య వ్యవస్థలో సామాన్యుల మీద జరిగిన దాడులు.. ప్రజలు, ముఖ్యంగా మహిళల ప్రతిఘటన మొదలుకుని, తెలంగాణ ప్రాంతం ఇండియన్ యూనియన్‌లో కలపబడటం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత జరిగిన పరిణామాలు, పాలకుల నిర్ణయాలు.. రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రజల తరఫున ఉద్యమాలు, విప్లవపార్టీల భావజాలంతో పాటు, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన పోరాటాల కొనసాగింపుగా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, జరిగిన పోరాట నేపథ్యంలో జరిగిన ఎన్నో ఉద్యమాలు, వాటిలో జరిగిన ఆటుపోట్లు గురించి.. ప్రజల కోణంలో అర్థవంతంగా, చూపించాలనే సంకల్పంతో ఈ వెబ్‌సిరీస్‌కు శ్రీకారం చుడుతున్నాం. దీనికి సంబంధించిన షూటింగ్ పనులు అక్టోబర్ నుంచి మొదలవుతుంది. మహాత్మ జ్యోతీరావు పూలే స్ఫూర్తితో.. రెండవ వెబ్‌సిరీస్ మహాత్మ జ్యోతీరావు పూలే అనుభవాలు, ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు, సంఘర్షణలు (ఆయన బయోగ్రఫీ కాదు) పేదలకు, మహిళలకు విద్యను భోదించటం కోసం, తన సతీమణి సావిత్రిబాయి గారి ద్వారా తన సంకల్పానికి శ్రీకారం చుట్టి, ఆనాటి దురాచారాల పట్ల తిరుగుబాటు చేసిన క్రమంలో, ఆయన ఎదుర్కొన సమస్యలు, అవమానాలు, త్యాగాలు, ఆయన చేసిన భోదన కథాంశంగా రెండవ వెబ్ సిరీస్ తెరకెక్కనుంది.
బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో మూడో వెబ్ సిరీస్
ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ బయోగ్రఫీ కాదు. ఆయన ఈ దేశానికి , అట్టడుగు ప్రజలకు, అణగారిన వర్గాలకు ఇచ్చిన గొప్ప రాజ్యాంగ స్ఫూర్తిని, ఆయన వ్యక్తిగత జీవితంలో అనుభవించిన బాధలను, తన ధృడ సంకల్పం, వ్యక్తి నుండి వ్యవస్థగా తను మారడానికి మద్య జరిగిని సంఘర్షణలు ఇతి వృత్తంగా మూడో వెబ్ సిరీస్ వర్క్ జరుగుతుంది.
అవి బయోగ్రఫీలు కావు: శంకర్
మహాత్మ జ్యోతిరావు పూలేతో పాటు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌ల వెబ్ సిరీస్‌లు వారి బయోగ్రఫీలు కాదు. వారి జీవితాల్లో జరిగిన సంఘటనలు, ప్రజల పట్ల వాళ్లకున్న కమిట్‌మెంట్, సమాజంలో సమానతల కోసం వారు చేసిన నిజాయితీ పోరాటం, వారి నిజ జీవితంలో జరిగిన సంఘర్షణలు, అవమానాలు, గౌరవాలు, ఇలా అన్ని ఈ తరం వారికి తెలియజెప్పాలనే లక్ష్యంతో ఈ వెబ్‌సిరీస్‌లు చేస్తున్నాం.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**